జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 20 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 293 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# వైసీపీలో తలోదారి

ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు.ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.





## మిర్చి రైతుల కోసం
# ఢిల్లీకి చంద్రబాబు

### రైతుల లబ్ధి కోసమే ఎం.ఎస్.పి.ని ఖరారు చేయలేదు
### జగన్ రాజకీయం చేయడం సరికాదు
### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

కనీస మద్దతు ధర (ఎంఎస్ పీ) ప్రకటిస్తే రైతులు నష్టపోతారు అనే ఉద్దేశ్యంతో మిర్చికి ఇప్పటి వరకూ కనీస మద్దతు ధర ప్రకటించలేదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీలంక, చైనా, మలేషియా తదితర దేశాలకు మన మిర్చి ఎగుమతి అయ్యేదని, అయితే ఆయా దేశాలు సొంతంగా మిర్చి పంట సాగు చేసుకోవడం వల్ల మిర్చి ఎగుమతులు చాలా తగ్గిపోవడం వల్ల మిర్చి రేటు తగ్గిందన్నారు. కానీ ప్రస్తుతం చైనాలో మిర్చి పంట సరిగాలేకపోవడం వల్ల మళ్లీ ఆదేశం మన మిర్చి పంటపై ఆధారపడే పరిస్థితులు - మిగతా3లో

# ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం

- దావోస్‌లో జరిగిన చర్చల్లో భాగంగా ఎపికి వచ్చిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు
- ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికార సంస్థతో కలిసి పనిచేసేందుకు త్వరలో ఒప్పందం
- సాగు, ఉత్పత్తి, సాకేంతికత, మార్కెటింగ్ వంటి అంశాల్లో సాయం
- సీఎం చంద్రబాబుతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు



**అమరావతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి..తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు. ఈ క్రమంలో నాడు చంద్రబాబుతో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి - మిగతా3లో



## ప్రకటన కంపెనీల ఆగడాలకు 'మాడా' చెక్

- ప్రకటనదారులకు వాటిని అద్దెకివ్వాలని భావిస్తున్న మాడా
- ఖర్చుల తగ్గింపు కోసం నిబంధనలను పక్కనపెడుతున్న కంపెనీలు
- సరైన పునాది, ఇనుప చానెల్స్ లేకుండా హోర్డింగుల నిర్మాణం
- మాడా నిర్ణయంతో కంపెనీల ఇష్టారాజ్యానికి బ్రేకులు
- త్వరలో ముంబైవ్యాప్తంగా సొంత స్థలాల్లో స్వయంగా హోర్డింగుల నిర్మాణం



# ఏపీలో రైతులు బతికే పరిస్థితి లేదు

- చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి
- గుంటూరు మిర్చియార్డుకు కావాలి
- రైతుల కష్టాలు తెలుసుకోవాలి
- వాళ్లకు అండగా నిలబడాలి. లేకుంటే.. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుంది

**గుంటూరు**

ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు - మిగతా3లో

# ఎమ్మెల్యేల శిక్షణ తరగతులు వాయిదా



- ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడి
- ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా
- బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం

**అమరావతి**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేల శిక్షణ తరగతుల కార్యక్రమం వాయిదా పడింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. అసలు ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ క్రమంలో రెండు రోజుల ముందు అంటే.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరోవైపు ఈ ఎమ్మెల్యేల - మిగతా3లో



## రాష్ట్రాలకు వరద సాయం నిధులు

- 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదం
- 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులపై సాయంపై నిర్ణయం
- ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయింపు

# ప్రకటన కంపెనీల ఆగడాలకు 'మాడా' చెక్




**దాదర్:** ముంబైవ్యాప్తంగా ఖాళీస్థలాల్లో హోర్డింగులు నిర్మించి వాటిని అద్దెకివ్వాలని మహారాష్ట్ర హౌసింగ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (మాడా) నిర్ణయించింది. త్వరలోనే ఈ నిర్ణయానికి ఆమోదముద్ర వేయనుంది. ముంబైసహా ఉప నగరాలలో అనేక చోట్ల మాడాకు సొంత స్థలాలున్నాయి. వీటిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాల్లో హోర్డింగులు నిర్మించి వాటిని ప్రకటనల కంపెనీలకు అద్దెకు ఇవ్వనుంది. ఇప్పటికే బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) తమ సొంత స్థలాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రకటనల కంపెనీలకు అనుమతినిచ్చింది. వీటి ద్వారా ఏటా కొన్ని కోట్ల రూపాయలు అదనంగా అర్జిస్తోంది. ఇదే తరహాలో మాడా హోర్డింగులు నిర్మించి అద్దెకు ఇవ్వాలని భావిస్తోంది.

**హోర్డింగులపై ప్రత్యేక సర్వే...**

గతేడాది వర్షా కాలంలో ఘాట్కోపర్‌లోని చడ్డా నగర్‌లో 80/80 అడుగుల భారీ హోర్డింగ్ పక్కనే ఉన్న పెట్రోల్ బంకుపై కూలింది. ఈ ఘటనలో సుమారు 14 మంది చనిపోగా 60పైగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో అప్రమత్తమైన మాడా తమ సొంత స్థలాల్లో ఏర్పాటుచేసిన హోర్డింగులపై సర్వే చేపట్టి వాటి స్థితి గతులను పరిశీలించింది. ఈ సర్వేలో మొత్తం 62 భారీ హోర్డింగులకు గానూ 50 హోర్డింగులకు మాత్రమే నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఉందని తేలింది. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన మిగిలిన 12 హోర్డింగులను నేలమట్టం చేసింది. నిబంధనల ప్రకారం కంపెనీలు హోర్డింగులు ఏర్పాటు చేసే ముందు బీఎంసీ నుంచి కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుంది. ఆ తరువాత స్థలం యజమానిగా మాడా నుంచి ఎన్ఓసీ తీసుకోవల్సి ఉంటుంది. కానీ హోర్డింగుల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. భారీ హోర్డింగుల ఏర్పాటుకు పటిష్టమైన పునాది, బేస్‌మెంట్, ఇనుప చానెళ్లు తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే అవి గాలివేగాన్ని తట్టుకుని నిలబడగలుగుతాయి. అయితే కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీలు ఖర్చుల తగ్గింపుకోసం నామమాత్రంగా పునాదులు తవ్వి హోర్డింగులు నిర్మించి ప్రకటనల కంపెనీలకు లీజుకు ఇస్తున్నారు. ఇలాంటి హోర్డింగులు వర్షాకాలంలో వేగంగా వీచే గాలుల తాకిడికి తట్టుకోలేక నేల కూలుతున్నాయి. ఫలితంగా భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకుంటోంది. ఘాట్కోపర్‌లో గతేడాది జరిగిన హోర్డింగ్ ప్రమాదానికి ఇదే ప్రధాన కారణమని తేలింది. అనుమతి 40/40 అడుగులకు తీసుకుని రెట్టింపు సైజ్( 80/80)హోర్డింగును ఏర్పాటుచేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తమ సొంత స్థలాల్లో స్వయంగా పటిష్టమైన పునాదులతో, బేస్‌మెంట్‌తో హోర్డింగుల ఇనుప చానెళ్లు నిర్మించి అద్దెకివ్వాలని మాడా భావించింది.

## ప్రయాగ్‌రాజ్ గంగా, యమునా నదీ జలాల్లో

# ప్రమాదకరస్థాయిలో బ్యాక్టీరియా

**కలరా, టైఫాయిడ్ వంటి భయంకర వ్యాధుల ముప్పు**

**100 మిల్లీలీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాను గుర్తించిన సిపిసిబి**



**న్యూఢిల్లీ :** ప్రయాగ్‌రాజ్ లోని గంగా, యమునా న దీ జలాల్లో మహా కుంభమేళా సందర్భంగా కొన్ని కో ట్ల మంది స్నానాలు ఆచరించడంతో మానవ, జంతు మల విసర్జనాల సంబంధమైన కోలీఫామ్ బ్యాక్టీరి యా విపరీతంగా వ్యాపించిచడం ఆందోళన కలిగిస్తోంది. ఈమేరకు జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు కేం ద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక సమర్పించింది. గంగా యమునా జలాల్లో అత్యధికంగా కోలీఫామ్ బ్యాక్టీరియా విస్తరించడంతో స్నానాలకు కావలసిన ప్రమాణాలు లేవని వెల్లడించింది. ఫిబ్రవరి 3న సమర్పించిన ఈ నివేదికలో ప్రయాగ్‌రాజ్ లోని సంగం వద్ద వివిధ పాయింట్ల వద్ద , ముఖ్యంగా షా హిస్నాన్ వద్ద కోలీ బ్యాక్టీరియా అత్యధికంగా ఉందని పేర్కొంది. నీటి నాణ్యత గురించి వివరిస్తూ ఒక 100 మిల్లీ లీటర్ల నీటిలో 2500 కోలీఫామ్ బ్యాక్టీరియాలున్నా ఆ నీరు స్నానానికి యోగ్యమైనదేనని,అంత కు మించి ఉంటే చర్మసంబంధ వ్యాధులు వస్తాయని నివేదిక వెల్లడించింది. అయితే ఫిబ్రవరి 4న సిపిసిబి నమోదు చేసిన వివరాల ప్రకారం గంగానదిలో శాస్త్రి బ్రిడ్జి ముందు 100 మిల్లీ లీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు వరకు ఉండగా, సంగం వద్ద 7900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు కనిపించాయన నివేదిక వివరించింది. సంగం ప్రదేశానికి 2 కిమీ ముందుగా గంగా నదిపై శాస్త్రి బ్రిడ్జి ఉంది. సంగం వద్ద గంగానదితో కలిసే ముందు యమునా నదిలో పాత నైని బ్రిడ్జి వద్ద 100 మిల్లీ లీటర్ల నీటిలో 4900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు బయట పడ్డాయి. షాహిస్నాన్ ఆచరించే రోజుల్లో ఒకటైన బసంత్ పంచమి నాడు ఈ డేటాను సేకరించారు. ఫిబ్రవరి 3న బసం త్ పంచమి వచ్చింది.కోలీఫామ్ బ్యాక్టీరియా వల్ల అస్వస్థత కలగకపోయినప్పటికీ, మలం నుంచి పుట్టుకొచ్చే బ్యాక్టీరియా, వైరస్‌లు, లేదా ఏకకణ సూక్ష్మజీవులు (ప్రోటోజోవా) తదితర హానికరమైన క్రిములు కారణంగా కలరా, టైఫాయిడ్, అతిసారం, హెపటిటిస్, జియార్డైయాసిస్, గినియా క్రిములు, సిస్టోసొమియాసిస్ వంటి భయంకర వ్యాధులు వ్యాపిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఈ విధమైన జలకాలుష్యంతో అనారోగ్య పరిస్థితులు దాపురించడమే కాకుండా, తాగడానికి, స్నానం చేయడానికి ఏమాత్రం పనికిరానివిగా నీళ్లు తయారవుతాయి. రైతులు కూడా ఈ జలాలనే తమ సాగుకు ఉపయోగించడం వ్యాధులకు దారి తీస్తోందని న్యూఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ హెచ్చరించింది. వ్యర్థ జలాల ప్రక్షాళన సరిగ్గా లేకపోవడం బ్యాక్టీరియా స్థాయిలు పెరిగిపోయి, రైతుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో 1990 లో నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. మల పరీక్షలో కొంకిపురుగులు 41.7 శాతం, నులిపురుగులు 29.2 శాతం, ట్రైచూరియాసిస్ అనే పేగులకు సంక్రమించే పెద్ద నులిపురుగులు 16.7 శాతం, జియార్డియా అనే చిన్న పేగుల్లో వ్యాపించే నులిపురుగులు 33.3 శాతం ఉన్నట్టు తేలింది. దీనికి తోడు చర్మ వ్యాధులు 42.5 శాతం వరకు వ్యాపిస్తుంటాయని అధ్యయనం హెచ్చరించింది.

## 'బాహుబలి' ఫిరంగి ధ్వంసం చేసిన అతి చిన్న డ్రోన్..

# రూ.33 కోట్లు బూడిదపాలు!



రష్యాకు అత్యంత శక్తివంతమైన M-78 కోక్సాన్ ఫిరంగిని ఉత్తర కొరియా ఇచ్చింది. దీనిని శక్తివంతమైన ఫిరంగిగా పరిగణిస్తారు. కానీ ఒక చిన్న డ్రోన్ ఈ ఫిరంగిని నాశనం చేసింది. ఇది కిమ్ జోంగ్ ఉన్‌కు పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఈ ఫిరంగి 43 కి.మీ దూరం నుండి తన లక్ష్యాన్ని ఛేదిస్తుంది. రాకెట్‌ను ఉపయోగిస్తే ఈ దూరం 43 నుండి 60 కిలోమీటర్లకు పెరుగుతుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు యుద్ధం కోసం ఇచ్చిన అత్యంత ఖరీదైన ఫిరంగిని ఉక్రెయిన్‌కు చెందిన ఒక సాధారణ డ్రోన్ ధ్వంసం చేసింది. ఆసక్తికరంగా, ఉత్తర కొరియాకు చెందిన ఈ ఫిరంగి ప్రపంచంలోని అత్యంత బలమైన ఫిరంగులలో ఒకటిగా పరిగణిస్తారు. న్యూస్ వాయిస్ ఆఫ్ ఉక్రెయిన్ ప్రకారం, ఉత్తర కొరియాకు చెందిన %వీ%-1978 కోక్సాన్ ఫిరంగి ఉక్రేనియన్ సైన్యం ఉద్రిక్తతను పెంచుతోంది. దీనిని ఇప్పుడు ఉక్రేనియన్ డాన్ ఓబ్లాస్ట్‌లో నాశనం చేసింది. అక్టోబర్ 2024లో, రష్యా ఈ ఫిరంగిని తన నౌకాదళంలో చేర్చుకుంది. 1978లో, ఉత్తర కొరియా %వీ%-కోక్సన్ ఫిరంగిని తయారు చేసింది. ఈ ఫిరంగి 43 కి.మీ దూరం నుండి తన లక్ష్యాన్ని ఛేదిస్తుంది. రాకెట్‌ను ఉపయోగిస్తే ఈ దూరం 43 నుండి 60 కిలోమీటర్లకు పెరుగుతుంది. ఈ ఫిరంగిని ఉత్తర కొరియాలో అత్యంత ముఖ్యమైన ఫిరంగిగా పరిగణిస్తారు. ఈ ఉత్తర కొరియా ఫిరంగిని ఆపరేట్ చేయడానికి, 8 మంది అవసరం. ఈ ఫిరంగి ప్రతి 5 నిమిషాలకు రెండు గుండ్లు పేల్చగలదు. ఆర్టిలరీ గన్ అసలు వెర్షన్ చైనీస్ టైప్ 59 ట్యాంక్ ఛాసిస్‌ను ఉపయోగించింది. అయితే, ఈ ఫిరంగి ఖరీదు రూ. 33 కోట్లు. అయితే, ఉత్తర కొరియా దీనిని బహుమతిగా ఇచ్చిందా లేదా రష్యాకు విక్రయించిందా అనేది వెల్లడించలేకపోయింది. రష్యా తన ఫిరంగి వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ఈ ఫిరంగిని ఉపయోగించడం ప్రారంభించింది. ఇదిలావుంటే, ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, దాదాపు 3 సంవత్సరాలుగా జరుగుతున్న ఈ యుద్ధంలో 21,000 కంటే ఎక్కువ రష్యన్ %ూఖీఎ%లు ధ్వంసమయ్యాయి. అదేవిధంగా, ఉక్రెయిన్ రష్యాకు చెందిన 10,120 ఫిరంగులను. 23,343 ఫిరంగి వ్యవస్థలను ధ్వంసం చేసింది. ఈ యుద్ధంలో 8 లక్షల 60 వేలకు పైగా రష్యన్ సైనికులు మరణించారు. 331 హెలికాప్టర్లు, 370 విమానాలు కూడా ధ్వంసమయ్యాయి. ఒక రష్యన్ జలాంతర్గామి కూడా యుద్ధంలో పూర్తిగా ధ్వంసమైంది. మరోవైపు, అమెరికా, జర్మనీతో సహా చాలా యూరోపియన్ దేశాల నుండి ఉక్రెయిన్ ఆయుధాలను పొందుతోంది. ఇంతలో, ఉత్తర కొరియా, చైనా రష్యాకు సహాయం చేస్తున్నాయి.

## సిలికాన్ సిటీలో దాహం కేకలు

**బెంగళూరు :** ఎండా కాలం రాక ముందే బెంగళూరు తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. వాటర్ ట్యాంకర్ రేటు రూ. 750 నుంచి 1200కి పెంచింది కర్నాటక సర్కార్. ఇక ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ అయితే..రూ. 6 వేలు వసూలు చేస్తున్నారు. దూరం పెరిగితే రేటు భారం మరింత పెరిగిపోతోంది. ఇక నగరంలో తాగునీటి వాడకంపై ఆంక్షలు విధించారు. వాటిని ఉల్లంఘిస్తే పెనాల్టీ వేస్తున్నారు. ఆ తప్పును రిపీట్ చేస్తే?డబుల్ పెనాల్టీలతో వాయిస్తున్నారు. చుక్క నీటిని కూడా ఒడిసి పట్టుకుని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచిస్తోంది కర్నాటక సర్కార్.వేసవి వచ్చేసరికి బెంగళూరులో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాగునీటిని పొదుపు చేసే చర్యల్లో భాగంగా బెంగళూరు జలమండలి సరికొత్త నిర్ణయం తీసుకుంది. తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగిస్తే రూ.5 వేలు జరిమానా వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వాహనాలను శుభ్రం చేసేందుకు, గార్డెనింగ్ కోసం, రోడ్లు-భవన నిర్మాణ పనులకు తాగునీటిని వినియోగించినా? సినిమా థియేటర్లు, మాల్స్‌లో ఇతర అవసరాలకు వాడినా జరిమానా తప్పదని ఉత్తర్వుల్లో హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి వాటర్ బోర్డ్ చట్టంలోని సెక్షన్ 109 ప్రకారం జరిమానా విధిస్తారు. పదేపదే అదే తప్పు చేస్తే మరో రూ.5 వేలు అదనంగా జరిమానా పడుతుంది అని సిటీ వాటర్ బోర్డు స్పష్టం చేసింది.ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతున్నాయి. ఇక మార్చి వస్తే?మూర్ఛ పోయే రేంజ్‌లో ఎండలు దంచి కొడతాయి. ఇక మే, జూన్ నెలల సంగతి చెప్పనే అక్కర్లేదు. ఇప్పటికే బెంగళూరులో తాగు నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. ఇక గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాగేందుకు సరిపడా నీరు లేక సిలికాన్ సిటీ వాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని కర్ణాటక సర్కార్ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. తాగునీటిని వృథా చేస్తే భారీ జరిమానా విధించనున్నట్లు ప్రకటించింది.మంగళవారం నాడు బెంగళూరులో గరిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఈమధ్య కాలంలో వర్షపాతం లేకపోవడంతో భూగర్భ జలాలు ఎండిపోయినట్లు సిటీ వాటర్ బోర్డు తెలిపింది. రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వాడుకోవాలని సూచించింది.గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో?నగర ప్రజలు నిలువు దోపిడీకి గురయ్యారు. అప్పట్లో నగరం రోజుకు 300 నుంచి 500 మిలియన్ లీటర్ల మంచినీటి కొరతను ఎదుర్కొంది. ఇదే అదునుగా చూసుకుని ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల ఓనర్లు దోపిడీకి పాల్పడ్డారు. ట్యాంకు నీటికి రూ.వేలల్లో ఛార్జ్ చేశారు. ఇప్పుడు మళ్లీ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాబోయే వేసవిలో తీవ్ర తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని బెంగళూరు వాసులు, ఇప్పట్నించే బెంగ పెట్టుకుంటున్నారు.

## రాష్ట్రాలకు వరద సాయం నిధులు



**న్యూఢిల్లీ :** గత ఏడాది సంభవించిన వరదలకు సంబంధించిన వరద సాయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ కేంద్రం ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై నిర్ణయం తీసుకుంది. ఓకొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం లో భాగంగా 27 రాష్ట్రాలకుగానూ రూ.18,322.80 కోట్లు విడుదల చేసింది. అదే విధంగా నుంచి 18 రాష్ట్రాలకు 4,808.30 కోట్లు కేంద్రం అందించింది. తాజాగా కేంద్రం అదనంగా కేటాయించిన మొత్తం రూ.1554.99 కోట్లలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు, రూ. తెలంగాణకు రూ.231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని రాష్ట్రాల పరిస్థితిని పరిశీలిస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోయిన 5 రాష్ట్రాల ప్రజలకు సహాయం చేయడానికి హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలోని కమిటీ నిధులు కేటాయించింది. గత ఏడాది కొండచరియలు విరిగిపడటం, వరదలు, ఆకస్మిక వరదలు, తుఫాను ప్రభావిత రాష్ట్రాలకు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద ఉన్నత స్థాయి కమిటీ రూ.1554.99 కోట్ల అదనపు నిధులు కేటాయిస్తూ వారికి శుభవార్త చెప్పింది. అమిత్ షా నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ తాజాగా కేటాయించిన ఈ అదనపు సాయం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు విడుదల చేసిన రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నిధుల కంటే ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం ూఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు ఇవ్వగా, కింద 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర విపత్తు నిధి నుంచి 14 రాష్ట్రాలకుగారూ రూ. 2208.55 కోట్లు, జాతీయ విపత్తు నిధి నుంచి 8 రాష్ట్రాలకుగానూ కేంద్రం ఇదివరకే రూ. 719.72 కోట్లు విడుదల చేయడం తెలిసిందే.విపత్తులు సంభవించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు విపత్తు నష్టం అంచనాకు మంత్రులు, అధికారుల బృందాలను పంపి రిపోర్ట్ తెప్పించింది. ఆ వివరాలు పరిశీలించిన కమిటీ ఆయా రాష్ట్రాల్లో సంభవించిన నష్టానికిగానూ అదనపు వరద సాయంపై ప్రకటన చేసింది. ఎన్డీఏ మిత్రపక్షాలలో ఏపీ, బిహార్ లకు అధిక వాటా కేటాయించారని తెలంగాణకు తక్కువ కేటాయించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

## భూమి వైపు దూసుకువస్తోన భారీ గ్రహశకలం

**హ్యూస్టన్ :** అంతరిక్షంలో ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2023 డిసెంబర్‌లోనే ఆ గ్రహ శకలాన్ని గుర్తించామని, దానిని 2024 వైఆర్4గా వ్యవహరిస్తున్నామని వారు తెలిపారు. ఆ గ్రహశకలం భూమిని తాకే అవకాశం కేవలం ఒక శాతం ఉందని తొలుత అంచనా వేసిన శాస్త్రవేత్తలు తాజాగా ఆ ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 40 మీటర్ల నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఆ ఆస్టరాయిడ్ 2032 డిసెంబర్ 22న భూమిని తాకవచ్చునని వారు సూచిస్తున్నారు.ఈ ఏడాది జనవరి 29న మరొకసారి 2024 వైఆర్4 కదలికలను పరిశీలించగా భూమిని తాకే ప్రమాదం కేవలం ఒక శాతం ఉన్నట్లు తేలిందని వారు చెబుతున్నారు. అయితే, ఈ నెలలో జరిపిన పరిశోధనలో ఆ ముప్పు 3.2 శాతానికి పెరిగిందని వారు తెలిపారు. భారీ పరిమాణంలో ఉన్న ఆ గ్రహశకలం దాదాపు గంటకు 40 వేల మైళ్ల వేగంతో భూమి వైపుయ దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు తెలియజేశా రు. ఒక వేళ ఆ గ్రహశకలం భూమిని ఢీకొనకపోయినా, వాతావరణంలోకి ప్రవేశించిన తరువాత పేలిపోయినా ప్రభావం భారీగానే ఉంటుందని వారు సూచించారు. హిరోషిమా పై వేసిన అణుబాంబుతో పోలిస్తే 500 రెట్లు అధిక ప్రభావం ఉంటుందని వారు అంచనా వేశారు. గ్రహశకలం మార్గాన్ని పరిశీలించగా, అది నేరుగా పసిఫిక్ సముద్రంలో లేదా నార్తరన్ సౌత్ అమెరికా, అట్లాంటిక్ సముద్రం, ఆఫ్రియా, అరేబియన్ సముద్రం, దక్షిణాసియాలలో ఏదో ఒక చోట పడుతుందని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలియజేశారు.

# ఏపీలో రైతులు బతికే పరిస్థితి లేదు

-మొదటిపేజీ తరువాయి

పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారాయన. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతే రాజు. కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసింది. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం సాయం ఇవ్వలేదు. రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొంది. గతంలో కల్తీ విత్తనాలు అమ్మితే భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదు.

మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. గుంటూరు మిర్చియార్డుకు కావాలి. రైతుల కష్టాలు తెలుసుకోవాలి. వాళ్లకు అండగా నిలబడాలి. లేకుంటే.. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ హెచ్చరించారు.




**నినాదాలతో జగన్ ప్రసంగానికి అంతరాయం**

జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో ఇసుకేస్తే రాలనంత జనం వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. ఆపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది.

**బాబూ మీరు చేస్తున్నది కరెక్టేనా?: వైఎస్ జగన్**

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గుంటూరు పర్యటనకు కూటమి ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కలిగించింది. ఆయన పర్యటన సందర్భంగా ఎక్కడా పోలీసులు కనిపించలేదు. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్‌పై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతకు భద్రత కూడా ఇవ్వరా?. మీరు చేస్తున్నది కరెక్టేనా చంద్రబాబు? అని ప్రశ్నించారు.

వైఎస్ జగన్ బుధవారం గుంటూరు మిర్చి యార్డులో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతుల వద్దకు వెళ్తున్న సమయంలో పోలీసుల సెక్యూరిటీ లేకపోవడంతో జనసందోహం మధ్యే ఆయన వారిని కలిశారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. విపక్షంలో మీరు ఉన్నప్పుడు భద్రతా ఇలాగే తీసేస్తే ఎలా ఉంటుంది చంద్రబాబు?. ప్రతిపక్ష నేతకు భద్రత కూడా ఇవ్వరా?. మీరు చేస్తున్నది కరెక్టేనా చంద్రబాబు?. విపక్ష నేత రైతులతో మాట్లాడేందుకు వస్తే పోలీసు భద్రత కూడా ఇవ్వరా? అని ప్రశ్నించారు.

అంతకుముందు.. వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి హోదా, పైగా జెడ్‌ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నా ఆయనకు పోలీసుల తరఫున కనీస భద్రత కూడా కల్పించలేదు. పర్యటన కొనసాగిన దారిలో పెద్దగా పోలీసులు ఎక్కడా కనిపించలేదు. పైగా ఎక్కడా ట్రాఫిక్ క్లియర్ చేయలేదు. వైఎస్ జగన్‌ను చూసేందుకు, ఆయనను కలిసేందుకు మిర్చి యార్డ్ వద్దకు భారీగా ప్రజలు తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# మిర్చి రైతుల కోసం డిల్లీకి చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఏర్పడ్డాయని, ఫలితంగా మిర్చి ధరలు భారీగా పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి తెలిపారు. ఇటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మిర్చికి కనీస మద్దతు ధర ప్రకటించినట్లైతే రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం ఇప్పటి వరకూ మిర్చి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించలేదని మంత్రి తెలిపారు. లాభదాయ కతను దృష్టిలో పెట్టుకుని రైతులు కొంతమంది పత్తి, మొక్కజొన్న, కందులు తదితర ప్రత్యామ్నాయ పంటలు వైపు మారటం వల్ల ఈ ఏడాది దాదాపు 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గిందన్నారు.




రాష్ట్రంలోని మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, ప్రస్తుతం ఉన్న కేంద్రం మద్దతు ధరను కూడా పెద్ద ఎత్తున పెంచాలని కోరేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు డిల్లీ వెళుతున్నా రన్నారు. ఈ విషయంలో కేంద్రానికి ఇప్పటి వరకూ నాలుగు లేఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్రాయడం జరిగిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర మంత్రుల బృందంతో చర్చించనున్నారని, చర్చల ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. అయితే ఈ విషయాలను అన్నింటినీ వక్రీకరిస్తూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు రాజకీయం చేస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రయత్నించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నా రని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600 లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 70 శాతం జనాభాకి ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉందన్నారు. భూసార పరీక్షలను పూర్తిగా నిలిపివేయడమే కాకుండా, వ్యవసాయ యాంత్రీకరణ క్రింద ఒక్క పైసాకూడా కేటాయించలేదన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించే విధంగా డ్రిప్ , స్ప్రింక్లర్లను ఏఒక్కరికీ పంపిణీచేయలేదన్నారు. దాదాపు రూ.1600 కోట్లు మేర ధాన్యం కొనుగోలు బకాయిలను పెట్టిపోతే, తాము అధికారంలోకి వచ్చిన వెంటే రైతులకు ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు మరియు రైతు బజార్ల సి.ఇ.ఓ. విజయ సునీత ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వైసీపీలో తలోదారి

**శ్రీకాకుళం :** ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు.ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.

కలివరం పంచాయతీ సర్పంచ్ గా కొర్లకోట సనపల లక్షన్నాయుడు.. టీడీపీ లీడర్ అల్లుడు తమ్మయ్యపేట గ్రామం



కోట గోవింద రావు కూడా మెయిన్ రోడ్డులో వైసిపి ఆఫీసు జిల్లా వైసిపి అధికారప్రతినిధి హోదాలో ఏర్పాటు చేసి కుమారుడుతో సజ్జల, విజయసాయి. జగన్ ని అడపా దడపా కలుస్తూ నేను రెడీ అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి మాదిరిగా కాంగ్రెస్ ను వీడి ఆ కుటుంబంతో విభేదించి ఆగర్భ రాజకీయ శత్రువైన తమ్మినేనికి మున్సిపల్లో వెన్ను దన్నుగా నిలిచిన బొడ్డేపల్లి రమేష్ కుమార్ కూడా ఇంచార్జ్ పదవి ఆశించి తాను కూడా ఎన్నికలకు సై అంటున్నారు. గత ఎన్నికలలో పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా 10 వేల ఓట్లు పొందిన సువ్వారి గాంధీ మళ్లీ వైసీపీలోకి కిల్లి జోక్యంతో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కిల్లి ఒక్క సరుబుజ్జిలికి ఆమదాలవలస మునిసిపల్లో మాత్రమే ప్రభావం చూపిస్తారు. చింతాడ మునిసిపల్ బూర్జ సరుబుజ్జిలిలో ప్రభావం చూపిస్తారు. ఇక తమ్మినేని సీతారాం ఆమదాలవలసలో తనకంటూ ఒక వర్గం అభిమానులు ఐతే ఉన్నారు. కుమారుడు చిరంజీవి అందరితో తండ్రి మార్క్ తో వెళుతున్నా.. ఈయనపై కూడా ఆ ప్రచారం ఉంది. అధిష్టానం మాత్రం ఎట్టి పరిస్థితిల్లోనూ పార్లమెంట్ స్థానంలో తమ్మినేని ద్వారా కింజరాపు కోట గోడలు బద్దలు కొట్టించాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కులం కార్డుతో దువ్వాడ, పేరాడలతో భంగ పడ్డా ఎలాగైనా సీతారాంతో ఆ కోరిక నెరవేర్చు కోవాలనే సంకల్పంతో వైసీపీ ఉంది.అసెంబ్లీ సీటుపై ఉన్న ఇష్టం పార్లమెంట్ స్థానంపై లేదు. అధిష్టానం కాదు అంటే కొడుకుకి అసెంబ్లీ సీటు, తాను ఎంపీగా పోటీ చేసే ప్రతి పాదన సిద్ధం చేస్తున్నారు. అధిష్టానం కాదు అంటే కిల్లి పేరు అసెంబ్లీకి సిఫార్సు చేసేలా పావులు కదుపు తున్నారు. టీడీపీ ఇక్కడ బలంగా వున్న జెన్కో పవర్ ప్లాంట్ నెత్తిన పెట్టుకుని వివాదాలను కొని తెచ్చుకోవటం వైసిపికి లాభం చేకూర్చింది టీడీపీ అధిష్టానం. ఇప్పటికే ఒంటరిగా పోరాటం చేస్తూ ముందుకు పోయే కూన వైసిపికి పని కల్పించారు. ఇటీవల వైసిపి సానుభూతి పరులు జొన్నవలస, నెల్లిపర్తి గ్రామస్తుల ఇళ్ల కూల్చివేతను వైసీపీ తమ ఖాతాలో వేసుకుంది. ఈ అసమ్మతితో పంచ పాండవు లోయుద్ధం మొదలయ్యింది అనే పరిస్థితి కనిపిస్తోంది. 33వేల భారీ మెజారిటీతో ఓడిపోయినా ఈ అసమ్మతి కుంపటి ఏంటో అర్థం కావటం లేదు అని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు

## ఎమ్మెల్యేల శిక్షణ తరగతులు వాయిదా

-మొదటిపేజీ తరువాయి

శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్పీకర్ అయ్యన్నపాత్రుడితోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్వయంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సైతం వారు ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా పడింది. ఇక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మార్చి 3వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇవి ఫిబ్రవరి 27న ఎన్నిక జరగనుంది. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి.

## ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం



-మొదటిపేజీ తరువాయి

కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్-టు-ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని....ఆరోగ్యంపై శ్రద్ధపెరుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని చెప్పిన సిఎం....రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు.

## టెక్నాలజీ అభివృద్ధి చెందినా.. ఏఐ వచ్చినా.. మనల్ని నడిపేది దేవుడే

**తిరుపతి, ఫిబ్రవరి 19:** టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా.. ఏఐ వచ్చినా మనల్ని నడిపేది మాత్రం దేవుడేనని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తిరుపతి వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పోలో బుధవారం మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తిరుమలలో అన్నదానం ప్రారంభించారని.. సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రాణ దానము ప్రారంభించారని గుర్తు చేశారు. పిల్లలకు ఫోన్లు ఐపాడ్‌లు ఇచ్చి పుస్తకాలకు దూరం చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తన కుమారుడు దేవాన్ష్‌కు మాత్రం సెల్ ఫోన్ ఇవ్వడం లేదని.. దేవుడు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. మన దేవుళ్ల గురించి మన పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. దేశ ప్రధాని వసుదైక కుటుంబం గురించి ఇచ్చిన పిలుపు ఆదర్శప్రాయమైనదని అభివర్ణించారు. అందరూ కలిసి మన సంస్కృతిని కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే వాట్సప్ ద్వారా ఆలయాల్లో సేవలు పొందేలా ఏపీలో సేవలు ప్రారంభించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. ఇక ఆలయాలు, ఆలయాల్లో పని చేసే ఉద్యోగుల జీవితాల్లో వెలుగుల కోసం చంద్రబాబు నాయుడు అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న దేవాదాయ శాఖ మంత్రుల సమావేశంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఆలయాల ఉన్నతి కోసం ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవాలన్నారు. అలాగే తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమలలో టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులు మరింత సరళతరం చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. డ్రోన్లు, ఏఐ వినియోగం ద్వారా భక్తుల రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి ఘటన దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు నిర్వహించారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ తిరుపతిలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులతో నారా లోకేష్ ముఖా ముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పార్టీ కార్యకర్తలతో సైతం ఆయన సమావేశమయ్యారు.

## హామీల అమలు కోసం క్యాలెండర్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. వరసగా హామీలను అమలు చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి ఇక సూపర్ సిక్స్ హామీల అమలు నెలకొకటి అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి పెరిగింది. కేవలం రాజధాని నిర్మాణాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, తమ గోడును పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక నేతల వద్ద కూడా ప్రజలు ఇదేరకమైన అభిప్రాయాన్ని వెళ్ల గక్కతుండటంతో ఇక వరసగా హామీలు అమలు చేయాలని నిర్ణయించారు.ముందుగా మార్చి నెల నుంచి అంటే ఉగాది నాటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో అనుసరించే పద్ధతులను అధ్యయనం చేసి వచ్చిన మంత్రుల కమిటీ కూడా ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే జిల్లాల వరకే ఉచిత బస్సు ప్రయాణాన్ని పరిమితం చేస్తే పెద్దగా భారం పడదని నివేదికలో పేర్కొనడంతో ఆ దిశగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉగాది రోజు చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నా వారికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి ఈ పథకం మొదలయ్యే అవకాశాలున్నాయి. అయితే లబ్దిదారుల ఎంపిక ఏ విధంగా ఉండాలన్న దానిపై కూడా ఇప్పటికే క్లారిటీకి వచ్చారు. ఆధార్ కార్డుతో పాటు తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్న వారికి ఈ పథకం అమలు చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన లబ్దిదారుల జాబితాను తయారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఎంత మంది ఉన్నా అందరికీ ఇస్తామని చెప్పడంతో అది మరింత భారం కాకుండా కొన్ని నిబంధనలు రూపొందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.. ఈ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి పార్టీల మ్యానిఫెస్టోలో కూడా పెట్టారు.

## సంపాదకీయం

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం?

జనతా పార్టీ విచ్ఛిన్నం తర్వాత 1980 ఎన్నికల్లో జనసంఘ్ మూలాలు ఉన్న వారు భారతీయ జనతా పార్టీ (బిజెపి)గా ఏర్పడి పోటీ చేసి కేవలం రెండు ఎంపి స్థానాలకు ఆ పార్టీ పరిమితమైంది. జనసంఘం మూలాలు, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండడం వలన భారత రాజకీయాలలో 2000 నాటికి బిజెపి అధికారం చేపట్టే స్థాయికి ఎదగగలిగినప్పటికీ వారు కేవలం హిందూ మత సెంటు మెంట్ మాత్రమే వాడుకున్నారు. ఇక గుజరాత్‌లో గోద్రా అల్లర్ల నుంచి బిజెపి కొత్తశకానికి నాంది పలికింది. హిందూ మతోన్మాదం రెచ్చగొట్టడం, పరమతంపై దాడులు చేయడం, పురిగొల్పడం వరకు ఆ పార్టీ ఆలోచనలు విస్తరించాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మారిన బిజెపి పరిస్థితి పట్ల చాలా ఉదాసీనంగా వ్యవహరించారు. బిజెపి మారిన దూకుడుకు నరేంద్ర మోడీ, అమిత్ షా ల నాయకత్వంలో బిజెపి ఓ విశాల ప్రయోగశాలగా మారింది. కాంగ్రెస్ యుపిఎ రెండు ప్రభుత్వాల కుంభకోణాలు ఎండగట్టడంలో భాగంగా అవినీతి వ్యతిరేక ఉద్యమం అన్నాహజారే నేతృత్వంలో మొదలైంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా బిజెపి రాజకీయ పట్టు నరేంద్ర మోడీ, అమిత్ షాల చేతికి చిక్కాయి. 2014 నుండి అధికారంలోకి వచ్చిన బిజెపి సరికొత్త ఆటకు తెరలేపింది. అధికారం స్థిరపరుచుకోవడం, ఉన్న అధికారంతో ప్రత్యర్థులను దెబ్బ తీయడం, పాలనలో సంఘ్‌పరివార భావశైలిని నిర్ణయాలుగా స్వీకరించడం మొదలైనప్పటికీ సుష్మా స్వరాజ్, మనోహర్ పాలేకర్, నితిన్ గడ్కరీ లాంటి మధ్యేవాద బిజెపి నేతలు కేబినెట్‌లో ఉండటం ఎన్‌డిఎ పక్షాల వలన మొదటిసారి ప్రభుత్వాన్ని చాలా బ్యాలెన్స్‌గా నడిపారు. అయితే భావజాల వ్యాప్తిలోనూ, సంఘ్‌పరివార్ ఆలోచనలను వ్యాప్తి చేయడంలో కీలక భూమికనే నిర్వర్తించారు. ఆ అయిదేళ్ళ కాలంలో జరిగిన రాజకీయ సంఘటనలన్నీ తమకు అనుకూలంగా మార్చుకోగలిగారు. ఇక 2019లో ప్రాంతీయ పార్టీల మధ్య సయోధ్య లేకపోవడం, కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ ఏకీకరణ లేకపోవడం, ప్రతిపక్షాల బలహీనత మూలంగా అప్పటికే అధికారంలో ఉన్న బిజెపి తిరిగి అత్యంత మెజారిటీతో కేంద్రంలో సొంతంగా అదికారంలోకి వచ్చింది. దీనితో కేంద్రంలో మోడీ, అమిత్ షాల ఎత్తుగడలు సంఘ పరివార్ ఎజెండాను నేరుగా అమలు జరపడానికి కృషి చేశారు. ఎన్‌డిఎ పక్షాలను లెక్కచేయని స్థితిలో టిడిపి, శివసేన, నితీష్ లాంటివారు ఒక దశలో దూరం అయ్యారు కూడా? ఇక్కడ బిజెపికి కలిసివచ్చిన అంశం ఏమంటే దేశంలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు సరైన సైద్ధాంతిక భూమికి లేక పోవడం, అధికారం కోసం అర్రులు చాచడం! కొందరు లొంగిపోయి వ్యవహారం చేస్తే, మరి కొందరినైతే తన అంగ, అర్థ, రాజకీయ బలాలతో రాష్ట్ర లను వినియోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టింది. కొన్ని పక్షాలను నిలువునా చీల్చి తమకు అనుకూలంగా మార్చుకుంది. ఇదే సమయంలో తమకున్న అధికార బలాన్ని, రాజకీయ చతురతతో, ఎత్తుగడలతో ఐటి, సిబిఐ, ఇడి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగ సంస్థలను వాడుకుందనే ఆరోపణలు సైతం బిజెపి మూటగట్టుకుంది. ఇక్కడ ఆశ్చర్యకర విషయమేమంటే! ఈ సంస్థల దాడులు, కేసులు ఉన్న అనేక మంది బిజెపి పంచన చేరి వాటి నుండి బయటపడి అధికార అందలాలు అందుకోగా, రాజీపడని మరికొందరు నేతలు దారుణమైన కేసులు, అణచివేతలతో జైలు పాలయ్యారు. లాలూ ప్రసాద్ యాదవ్, మమత బెనర్జీ, కెసిఆర్, డికెశివకుమార్, సంజయ్ రౌత్, హేమంత్ సోరెన్ తోపాటు అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ఉనికి లోనికి వచ్చిన కేజ్రీవాల్‌తో సహా అందరినీ ఆ చక్రబంధంలో ఇరికించి ఆటలాడుకున్నారు. ఇదే సమయంలో తమ సంఘభావజాలం అమలులో భాగంగా ఎన్ఆర్‌సి, జమ్మూ కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, మణిపూర్ ఎడతెగని మత హింస, అయోధ్యలో రామాలయ నిర్మాణంతోపాటు హిందూ భావజాలం వ్యాప్తిలో అనేక దాడులు, ఘర్షణలకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో తమ భావజాలానికి ప్రమాదకరమని భావించిన మేధావులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై దేశద్రోహం చట్టం క్రింద, భీమా కోరేగావ్ కేసు, అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, స్టాన్ స్వామి, సాయిబాబా లాంటివారు అంతిమ శ్వాస విడిచారు. ఒక రకంగా ఇటలీ, జర్మనీలో రాజకీయ పక్షాల మాదిరిగా తమ వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పాలక పక్షాలను గానీ బిజెపి సహించలేకపోతుంది అనే ఆరోపణ ఉంది? ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడింది? దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో కూడా తెచ్చిన చట్టాలు తమ భావజాలానికి కనుగుణంగా ఉండడం, చివరకు రైతుల దీర్ఘకాలిక ఉద్యమానికి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పని స్థితి వచ్చింది. ఆశ్రిత పెట్టుబడిదారి వర్గాన్ని ప్రోత్సహిస్తూ వాటి వాటాల కొనుగోలు ద్వారా మీడియా సంస్థలను నియంత్రణ చేసే స్థాయికి బిజెపి చేరుకుందనే విమర్శలు ఉన్నాయి. బిజెపి ప్రాంతీయ పార్టీలను తన రాజకీయ క్రీడలో పావులుగా చేసుకొని 2024 ఎన్నికల్లో సైతం తన పాత మిత్రులు చంద్రబాబు, నితీష్ కుమార్‌లను దగ్గర చేసుకొని స్వల్ప మెజారిటీతో అధికారం మూడవసారి చేపట్టింది. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్‌ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే!

# దక్షిణ కైలాసం శ్రీకాళహస్తి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున ఉంది. ఇది దక్షిణ భారత దేశంలోనే ప్రాచీనమైన, పంచభూత లింగములలో నాల్గవ దైన వాయు లింగము గల గొప్ప శైవ పుణ్యక్షేత్రము. ఇక్కడ రెండు దీపాలలో ఒకటి ఎప్పుడూ గాలికి కదులుతూ ఉంటుంది, మరొకటి ఎల్లప్పుడు నిశ్చలముగా ఉంటుంది. పంచ భూతాలయిన భూమి, ఆకాశం, నీరు, వాయువు, అగ్ని శక్తులను పరమేశ్వరుడు తనలో నిక్షేపించు కొని, లింగాకా రంగా ఆవిర్భవించాడు. కంచి క్షేత్రంలో పృథ్వీ లింగంగా, చిదంబర క్షేత్రంలో ఆకాశ లింగంగా, జంబుకేశ్వర క్షేత్రంలో జల లింగంగా, అరుణా చలంలో అగ్ని లింగంగా, శ్రీకాళహస్తిలో వాయు లింగంగా ఆవిర్భవించాడు. అందుకే శ్రీకాళహస్తీశ్వరుని పక్క నున్న రెండు దీపాలు శివలింగ ఉచ్ఛ్వాస నిశ్వాసాల వలన వచ్చే గాలికి కదులుతూ వుంటాయి. ఈ శివలింగం స్వయంభూ లింగం. శైవ క్షేత్రాలలో కల్లా అత్యుత్తమ మైంది శ్రీకాళహస్తీశ్వర క్షేత్రం. ఇక్కడి పర్వత శ్రేణులే దక్షిణ కైలాసగిరి పర్వతాలు. ఈ క్షేత్రాన్ని దక్షిణ కైలాసం అని పిలుస్తారు. పవిత్ర శ్రీకాళహస్తి క్షేత్రానికి వచ్చి, శ్రీకాళ హస్తీశ్వరుని, శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవిని దర్శించినంత మాత్రాన ముక్తి కలుగుతుందని ప్రశస్తి. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందని భక్తుల విశ్వాసం. పాతాళ గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగాను, కాళహస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణా మూర్తి దక్షిణ ముఖం (మహాద్వారం ఎదురు) ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులై ఉన్నారు. క్షేత్ర పురాణ కథనాల ప్రకారం దక్షిణ కైలాస మందు వాయు లింగాకృతి గల శివలింగాన్ని కాళం అనే పేరుగల సర్పం ప్రాతఃకాల మందే మణులతో పూజిస్తూండేది. మధ్యాహ్న సమయంలో అక్కడికి వచ్చే ఏనుగు శివునికి సర్పంచే సమర్పించబడ్డ మణులను రాళ్ళుగా భావించి, వాటిని తొలగించి తన తొండంతో తెచ్చిన నీటితో లింగానికి అభిషేకం చేసి, కమలాలతో పూజిస్తూండేది. సర్పం సమర్పించిన మణులను ఏనుగు, ఏనుగు సమర్పించిన కమలాలను సర్పం తొలగిస్తూం డేవి. తమ పూజలకు భంగం కలిగిస్తున్న వారిని కనిపెట్టి, శిక్షించాలని ఒకటి కొకటి భావించాయి. ఒకరోజు సర్పం శివలింగం వెనుక భాగాన వేచి ఉండగా, ఏనుగు ప్రతిరోజూ లాగానే వచ్చి, మణులను తొలగించి, అభిషేకం చేసి పద్మాలతో పూజిస్తూండగా సర్పం, తను సమర్పించిన మణులను తొలగించిన ఏనుగు తొండంలోకి ప్రవేశించింది. ఆ బాధను భరించలేక ఏనుగు ఘీంకారం చేస్తూ శివుని వెనుక భాగాన గల పర్వతాన్ని తొండంతో ఢీకొట్టింది. వెంటనే ఏనుగు, అదే సమయంలో తొండంలో గల సర్పం కూడా మరణించడం జరిగాయి. రెండూ ఒకేసారి రెండు జీవులూ పరమ శివునిలో ఐక్యమైనాయి. పరమశివుడు వాటి భక్తికి మెచ్చి వరం కోరుకోమనగా, అవి, ఆ వాయులింగం తమ పేరున ప్రసిద్ధి చెందాలని కోరుకున్నాయి. మొదట 'శ్రీ' అనే పేరు గల సాలీడు శివ సాయుజ్యం పొందడం, తర్వాత కాళం, హస్తి శివసాయుజ్యం పొందినందున, వాటి కోరికపై పరమేశ్వరుడు వెలసిన వాయులింగాన్ని 'శ్రీకాళ హస్తీశ్వరుడు' అని, ఆ క్షేత్రం దక్షిణ కైలాసానికి బదులుగా 'శ్రీకాళహస్తి' అని పిలువబడు తుందని కైలాస నాథుడు అనుగ్రహించినట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. క్రీ.శ. 12వ శతాబ్దంలో రాజేంద్ర చోళుడు అనే రాజు శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని నిర్మించినట్లుగా చారిత్రక ఆధారాలున్నాయి. రాజేంద్ర చోళుని పాలన 13వ శతాబ్దంలో ముగిసిన తర్వాత, విజయ నగర రాజులైన సాళువ రాజు, శ్రీకృష్ణదేవ రాయలు, శ్రీకాళ హస్తి జమిందారుల హయాంలో ఈ దేవాలయం అనేకవిధాలుగా అభివృద్ధి చెందినట్లు చెపుతారు. తరువాత చోళులు పదకొండవ శతాబ్దంలో పల్లవులు నిర్మించిన పాత దేవాలయాన్ని మెరుగు పరచడం జరిగింది. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్దగల దక్షిణ గాలి గోపురాన్ని, మూడవ కులోత్తుంగ చోళుడు ఇతర ఆలయాలను నిర్మించారు. క్రీస్తు శకం 12వ శతాబ్దానికి చెందిన వీరనరసింహ యాదవరాయ అనే రాజు ప్రస్తుతం ఉన్న ప్రాకారాలను, నాలుగు ద్వారాలను కలిపే గోపురాలను నిర్మించాడు. క్రీస్తుశకం 1516 విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవ రాయల రాతిపై చెక్కించిన రచనల ఆధారంగా ఆయన1516 వ సంవత్సరంలో గజపతులపై విజయానికి సూచనగా వంద స్తంభాలు కలిగిన మంటపం, అన్నింటికన్నా తూర్పు పడమర దిక్కుల వైపుకు ఉన్న ఎత్తైన గాలి గోపురాన్ని నిర్మించినట్లు తెలియ జేస్తుంది. క్రీస్తుశకం 1529 అచ్యుత రాయలు తన పట్టాభిషేక మహోత్స వాన్ని ముందు ఇక్కడ జరుపుకొని తరువాత తన రాజధానిలో జరుపు కొన్నాడు. ఈ ఆలయంలో ప్రధానంగా రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు విశేషంగా జరుగుతాయి. దేశం నలు మూలల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ తమ దోష నివృత్తి కావించు కుంటారు. రుద్రాభిషేకం, పాలాభిషేకం, పచ్చ కర్పూరా భిషేకం మొదలైన పూజలు కూడా జరుగు తాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు సేవలు నిర్వహించ నున్నారు. ఈ ఏడు శివరాత్రి ఉత్సవాలు ఫిబ్రవరి 21న భక్త కన్నప్ప ద్వజారోహణం, 22 న స్వామివారి ద్వజారోహణం, 23 రెండవ తిరునాళ్లు (భూత రాత్రి), 24వ తేదీ మూడవ తిరునాళ్లు (గంధర్వ రాత్రి), 25 (నాగరాత్రి) నాలుగవ తిరునాళ్లు, 26 న మహాశివరాత్రి, నంది సేవ, లింగోద్భవం, 27 న ( రాత్రి) రథోత్సవం (ఉదయం), బ్రహ్మరాత్రి, తెప్పోత్సవం, 28న శివపార్వతుల కల్యాణం. (స్కంద రాత్రి), 1న సభాపతి కల్యాణం (ఆనంద రాత్రి), 2న గిరి ప్రదక్షిణ. (రుషి రాత్రి), 3 న తీర్థవారి, ద్వజావరోహణం, 4: పల్లకీ సేవ (రాత్రి), 5న ఏకాంత సేవ, 6 న నిత్యోత్సవం, అభిషేకం నిర్వహించ నున్నారు. బ్రహ్మోత్సవాలకుహాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. శివరాత్రి రాత్రి రోజున లింగోద్భవం జరుగుతుందని, భక్తులందరికి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుణ్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అందరికీ ఉచితంగా లడ్డూలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. వీఐపీల కోసం ప్రత్యేక దర్శన వేళలు అమలు చేయాలని నిర్ణయించారు. వార్షిక బ్రహ్మోత్సవాలను డ్రోన్లు, 350 నుంచి 400 కెమెరాలతో పర్యవేక్షించనున్నారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో దర్శనానికి వచ్చే మహిళలకు గాజులు, అమ్మవారి కుంకుమ ప్రసాదం, జాకెట్ అందించాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభ్యర్థన మేరకు శ్రీకాళహస్తి ప్రజలకు ఫిబ్రవరి 27న ఆలయంలో ఉచిత దర్శన సౌకర్యం కల్పించారు. ఆధార్ కార్డు ఆధారంగా వారికి ఉచితంగా దర్శనం కల్పించనున్నారు.

# వివక్ష నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం




ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించ బడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పేద రికం, నిరుద్యోగం వంటి సమస్యల ను అధిగమించడానికి చేయవల సిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపు కోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్య సమితి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 ద్వారా తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుప బడింది. ఐక్య రాజ్య సమితి, 2007 నవంబర్ 26నాటి సర్వ సభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలం దరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించ వలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమాన త్వం, నిరుద్యోగం, మానవ హక్కు లు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధ వ్యాలు ఏర్పాటుచేయడం, సామర స్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్ప డంబీ విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయంకు సంబంధించి సూత్రాలను రూపొందించింది. అన్ని సభ్య దేశాలు ఖచ్చితంగా వాటిని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశాయి. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక ఆవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటు పడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజిక న్యాయ పాలన గురించి కలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగి ఉండడం వారి జన్మ హక్కు. అయితే అలాంటి హక్కును అధిక శాతం పొందలేక పోతున్నారు. ప్రపంచ జనాభాలో 80 శాతం మందికి సామాజిక భద్రత వర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తి యుక్తులను వినియో గించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహద పడేం దుకు అనేక రూపాల్లో వున్న వివక్షత అవరోధంగా మారుతు న్నది. పర్యవసానంగా అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యో గులుగా ఉంటున్నారు. శ్రామిక జనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీ చాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్ళలేక పోతున్నారు.అత్య ధిక సంఖ్యాకులైన యువ జన, స్త్రీ, పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగి పోతు న్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకు లోనై తమ బంగారు జీవితాలను బలి పెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు మరియు సమానత్వం అనే భావనలపై ఆధారపడింది. సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమాన త్వం మరియు ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపన జరగాలి. అన్ని రకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచి వేయాలి. యువజన స్త్రీ పురుషుల ఉపాధి లేమితో పాటు నానాటికీ పెరిగిపోతున్న బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలు గై కొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారి ద్ర్యం, ఉచ్చులనుండి విముక్తి కలిగించాలి. ప్రతి పౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. పని ప్రదేశాల్లో మౌలిక హక్కులను పరిరక్షించాలి..సామాజిక న్యాయం సాకారం కావాలంటే... పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తి ఉపాధి మరియు మంచి పనిని అందించడానికి, స్త్రీ పురుషులకు సమాన హక్కులను సాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం మరియు సామాజిక న్యాయాన్ని అందించ డానికి పాలక వర్గాలు కృషి సల్పాలి.

# మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష





**శాస్త్రోక్తంగా అయ్యప్పస్వామికి వివిధ ద్రవ్యాలతో అభిషేకం**

**వార్షికోత్సవం వేడుకలతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం**

**పొందూరు ,ఫిబ్రవరి 19,ప్రజా జ్యోతి న్యూస్ :** జ్యోతిశ్వరూపుడు …హరిహర సుతుడు …శబరిమల కొండపై కొలువై ఉన్న ఆది దేవుడు శ్రీ అయ్యప్ప స్వామి దశమ వార్షికోత్సవం వేడుకలను బుధవారం నాడు పొందూరు మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. శ్రీ ధర్మ శాస్త్ర సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరి శర్మ ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో వేకువజాము నుండే భక్తులు ఆలయ ప్రాంగణం కి పోటెత్తారు. పంచామృతా లతో,పల్ల రసాలతో , వివిధ పుష్పాలతో ,వివిధ సుగంధ ద్రవ్యాలతో హరిహర సుతుడికి ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరిశర్మ వేద మంత్రో ర్చనలతో సహస్ర కళశాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ,భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అభిషేక ద్రవ్యాలను తమ చేతుల మీదుగా అందజేశారు. ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వామి శరణు ఘోష తో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ప్రతీ ఒక్కరూ స్వామి వారిని దర్శించుకుని పులకించిపోయారు. ఆలయ ప్రాంగణం వద్ద శివలింగ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పురోహితుల వేదమంత్రాలతో దంపతుల చేత హెూమాలు ,పూర్ణాహుతి నిర్వహించారు. వార్షికోత్సవం ముగింపు లో భాగంగా ఆలయ ప్రాంగణం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గిరిశర్మ మాట్లాడుతూ ఏటా అంగరంగ వైభవంగా భక్తుల సహకారంతో అయ్యప్పస్వామి వార్షికోత్సవం వేడుకలను శ్రీ ధర్మ శాస్త్ర సేవా కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..అయ్యప్ప స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల దోషాలు తొలగుతాయన్నారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని పంచామృతాలతో అభిషేకం చేస్తే దీర్ఘాయువును ప్రసాదిస్తాడని తెలిపారు. శు ద్ధో ధక జలంతో అభిషేకం చేస్తే అశ్వమేధ యాగం చేసిన ఫలితం



లభిస్తుందన్నారు. ఇలా ఒక్కొక్క ద్రవ్యానికి ఒక్కొక విశేషమైన ఫలితాలు లభిస్తాయన్నారు.

# విద్యార్థులు నిజ జీవితంలో సైన్స్ ప్రాధాన్యతను గుర్తించాలి..

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** విజయనగరం పట్టణం కంటోన్మెంటులోగల పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గీతం మరియు ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహించిన %ూబణశీ% (లెట్ అజ్ దూ సైన్స్) ఎగ్జిబిషను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - కేంద్ర ప్రభుత్వం వివిధ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుల్లో నిజ జీవితంలో సైన్స్ ప్రాధాన్యతను వివరించి, వారిలో సృజనాత్మకతను వెలికి తీసి, వారిని సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో ప్రోత్సహించేందుకు %ూబణశీ (ూవ్ ఖం ణశీ ూఎఅవఎఅవ%) అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మన రోజువారి జీవితంలో సైన్స్ కు చాలా ప్రాముఖ్యత ఉందని, సమాజంలో నేడు మనం చూస్తున్న ప్రతీ విషయం, వినియోగిస్తున్న ప్రతీ వస్తువు కూడా ఆధునిక సైన్స్ మరియు టెక్నాలజీ ఫలితమేనన్నారు. నేడు మనం వినియోగిస్తున్న విద్యుత్, రవాణ మరియు కమ్యూనికేషన్, వైద్యం, శస్త్ర చికిత్సలు, వ్యవసాయం అన్నియూ కూడా సైన్స్ అండ్ టెక్నాలజీ వలనే మనకు అందుబాటులోకి వచ్చాయన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. గీతం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసరు డా. బి.స్పందన మాట్లాడుతూ - ఈ కార్యక్రమంలో భాగంగా గీతం-ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్స్, విద్యార్థులు 20 పాఠశాలలను సందర్శించి, 6000మంది హైస్కూలు విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు పోలీసు సంక్షేమల పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో సైన్స్ ప్రాజెక్టులను వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయడంతోపాటు, విద్యార్థులు స్వయంగా ప్రయోగాలను చేసే అవకాశాలను కల్పించామన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషనులో విద్యార్థులకు ఫ్యాను తిరగడం, రిఫ్రిజిరేటరు, వాటర్ హీటరు, ల్యాప్ టాప్, మొబైల్ ఫోను, టివి, రేడియో టెలిస్కోప్, థండర్ స్టార్మ్, ఆప్టికల్ ఇల్యూజన్ వంటివి పని చేసే విధానాలను





విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసరు డా. బి.స్పందన, స్కూలు ప్రిన్సిపాల్ సంధ్య, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఆర్ ఎన్.గోపాల నాయుడు, ఆర్ఎస్ఐ వర ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, గీతం, ఆంధ్ర యూనివర్సిటీలకు చెందిన ఔత్సాహిక విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానితుల నేర చరిత్రను ఫింగర్ ప్రింట్ డివైజ్ తో గుర్తింపు.

**విజయనగరం వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్..**



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** విజయనగరం పట్టణ పరిధిలో రాత్రి పెట్రోలింగ్, గస్తీ, వాహన తనిఖీల్లో అనుమానితుల నేర చరిత్రను గుర్తించేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో ఫింగర్ ప్రింట్ డివైజ్ లను వినియోగిస్తున్నామని వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. రాత్రి సమయాల్లో అనుమానస్పదంగా సంచరిస్తున్న వ్యక్తుల నేర చరిత్రను గుర్తించి, వారిపై చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కృషి ఫలితంగా ఫింగర్ ప్రింట్ డివైజ్ లు జిల్లాకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ డివైజ్ ను వినియోగించి అనుమానితుల వేలి ముద్రలను చెక్ చేస్తే, వారి నేర చరిత్ర క్షణాల్లో తెలిసిపోతుందన్నారు. ఈ డివైజ్ వినియోగించుట ద్వారా వ్యక్తుల నేర చరిత్రను గుర్తిస్తున్నామన్నారు. ఈ డివైజ్ వినియోగించి రాత్రి సమయాల్లో పట్టణంలో సంచరించే అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేసి, వారు పాత నేరస్తులా? ఏమైనా నేర చరిత్ర ఉందా? అన్న విషయాన్ని గుర్తించి, వారిపై చర్యలకు ఉపక్రమిస్తున్నామన్నారు. రాత్రి పెట్రోలింగ్, గస్తీ, వాహన తనిఖీల్లో వీటిని వినియోగిస్తున్నట్లుగా వన్ టౌన్ సిఐ తెలిపారు. వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని రద్దీ ప్రాంతాలు, ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది ఫింగర్ ప్రింట్ డివైజ్ వినియోగిస్తున్నట్లు గా వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి.



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట. మహాశివరాత్రి సందర్భముగా పుణ్యగిరి ఉమా కోటి లింగేశ్వర స్వామి దర్శనానికి అదేవిధంగా ధర్మవరం పంచాయతీ సన్యాసయ్య పాలెం గ్రామంలో గల సన్యాసేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తాసిల్దార్ అరుణకుమారి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భముగా చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం పట్టణములోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ. ఈనెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో వాహనాల పార్కింగ్కు వీలు కాదని అందుకు పోలీసులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వాహన రద్దీని అరికట్టాలని, అదేవిధంగా పంచాయతీ వారు లైటింగ్, వాటర్, రోడ్లు తడపడం, మొబైల్ టాయిలెట్స్, నిరంతర విద్యుత్ వైద్యం వంటివి పర్యవేక్షించాలని ఆదేశించారు.మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చేయవలసిన ఏర్పాట్లపై అధికారులు సమన్వయంతో పనిచేసి యాత్రికుల మన్ననలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు పోలీసు, ఎక్సైజ్, పంచ్ఛాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ యోజనపై శిక్షణా తరగతులు

**5% వడ్డీతో రూ. 3 లక్షల వరకు రుణం పొందే అవకాశం**

**ప్రతీ ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ జీవన్ కుమార్**



**పొందూరు ,ఫిబ్రవరి 19,ప్రజా జ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ పథకాన్ని చేతివృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఎంతగానో దోహదపడుతుందని ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ జీవన్ కుమార్ తెలిపారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక సిస్టం డిగ్రీ కళాశాల ఆవరణంలో పిఎం విశ్వకర్మ యోజనపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వివిధ రకాల వృత్తులు వారికి ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతున్నారు. ఎటువంటి గ్యారంటీ లేకుండా రూ. 1 లక్ష నుండి 3 లక్షల వరకు 5% వడ్డీ తో రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ శిక్షణా ద్వారా వివిధ కళా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాకుండా వృత్తిదారులకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. 18 రకాల సంప్రదాయ కళాకారులు , హస్త కళాకారులకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుం దన్నారు. శిక్షణలో భాగంగా రెండు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ,అనంతరం గుర్తింపు కార్డు ,ధ్రువీకరణ పత్రం అందజేఇస్తామని తెలిపారు. తమ తమ వృత్తి పనులను కొనసాగించేందుకు ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ సాతివిల్లి ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు

## అభ్యర్థులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి: సాకే నాగరాజు



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ పట్టణంలో చెత్త కమిషనర్ చెత్త ఆలోచనలతో ఎలాంటి అవగాహన లేకుండా బీసీ కార్పొరేషన్ లోన్లు అప్లై చేసిన అభ్యర్థులు ముందస్తు సమాచారం లేకుండా కనీసం రెండు రోజులు ముందుగానే పేపర్ స్టేట్మెంట్ లేదు కనీసం ఒకరోజు ముందు కూడా సమాచారం లేకుండా నిన్న ఈవినింగ్ సమాచారం విడుదల చేసిన కమిషనర్ గుంటకల్ లో కనివిని ఎరిగిన కమిషనర్ ఉన్నారంటే ఇలాంటి చెత్త కమిషనర్ తప్ప ఎవరు లేరు. అని అన్నారు సాకే నాగరాజు మాట్లాడుతూ గతంలో బీసీ కార్పొరేషన్ లోన్ మున్సిపల్ ఆఫీస్ ముందు టెంట్ వేసి ప్రతి బ్యాంకుకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేవారు కానీ ఎలాంటి ఆహ్వానం లేకున్నా గుంటకల్ లో ప్రస్తుతం ఉన్న చెత్త కమిషనర్ కౌన్సిలింగ్ హాల్లో ఏర్పాటు చేసి బీసీ రుణాలు అప్లై చేసిన అభ్యర్థులకు ఇబ్బందుల గురిచేసి ఆ క్రౌడ్ తట్టుకోలేక రెండు రోజులు వాయిదా వేసిన కమిషనర్ ఎవరన్నా ఉంటే ఈ చెత్త కమిషనర్. గుంతకల్లు లో బీసీలు 50 వేల మంది గా ఉంటే 97 యూనిట్లు మంజూరు సిగ్గుచేటు అని చెప్పి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న. ఇప్పటికైనా కమిషనర్ సిగ్గు తెచ్చుకొని రెండు రోజుల తర్వాత ప్రతి బీసీ లోనికి అప్లై చేసినారు వారికి కనీస సౌకర్యాలు అందించి అర్హులైన వాళ్ళందరికీ లోన్లు ఇవ్వాలని చెప్పి కోరుతూ బిసి కార్పొరేషన్ రుణాలు సంకే పెంచాలని డిమాండ్ చేస్తున్నాం

## ఉన్నత విద్యావంతులకే ఓటు వేయండి.




**పోడూరు / ఆచంట.ఫిబ్రవరి 19,ప్రజాజ్యోతి న్యూస్.** రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఉద్యోగులు ఉపాధ్యాయులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు నిరుద్యోగులు కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వీటిని అన్నింటిని ఎదుర్కొనేందుకు విద్యావంతులైన ఎమ్మెల్సీ అభ్యర్థిగా దిడ్ల వీర రాఘవలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ వి ఎన్ శర్మ పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు విజయాన్ని కాంక్షిస్తూ కొడమంచిలి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ కులమత రాజకీయాలకు అతీతంగా ఉన్నత విద్యావంతులైన దిడ్ల వీర రాఘవ లకు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రులు అంతా విజ్ఞతతో తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పి మోహన్ రావు, బండి రంగారావు, కమల్, ఎల్లమల్లి కృష్ణమూర్తి, కాశి, రుద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్ద కదిరప్ప స్వామి తిరుణాల



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని వెంకటం పల్లి గ్రామంలో బుధవారం నిర్వహించు పెద్ద కదిరప్ప స్వామి తిరుణాల అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున స్వామి మూలు విరాట్ కు అర్చన అభిషేకాలు నిర్వహించి ఉచిత వివాహాలలో భాగంగా నూతన వధూవరులకు వస్త్రాలు, తాళిబొట్లు, మెట్టెలు అందజేశారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, మరియు పార విశ్వనాథ్ ఆధ్వర్యంలో 51 జంటలను ఏకం చేశారు. వివాహ కార్యక్రమం అనంతరం వివాహ కార్యక్రమానికి హాజరైనటువంటి నూతన వధూవరులకు వారి బంధువులకు భోజనాలు ఏర్పాటు చేశారు. సాయంకాలం శ్రీ స్వామి వారి విగ్రహాన్ని రథంపై కొలువదిర్చి సర్వాంగ సుందరంగా లంకరించారు. కదిరప్ప స్వామి కొండపై స్వామి వారి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరులు నారాయణస్వామి, సీనప్ప, జిల్లా డాక్టర్ సెల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హిమబిందు, ఎంపీపీ మాధవి గ్రామ పెద్దలు, భక్తాతులు పాల్గొన్నారు.

# పురాతన క్షేత్రం... మల్లేశ్వర స్వామి ఆలయం





స్వయంభుగా వెలసిన శివలింగం....
ప్రకృతి అందాల కొండల నడుమ జాలువారే జలపాతాలు.....
భివృద్ధి లేక ఆదరణ కరువు....
గ్రామ యువకుల ప్రోత్బలంతో మహా శివరాత్రికి ముస్తాబు....

**అనంతగిరి మండలం, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, గుమ్మకోటలో గల ఈ అరుదైన శివాలయం ఆకాశాన్ని తాకే అరుదైన విధంగా కొండల నడుమ అబ్బురపరిచే సెలయేటి దారుల మధ్య పురాతన చరిత్ర కలిగిన మల్లన్న స్వామి దేవాలయం ఉంది ప్రాచీన కాలంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడి కొండ గుహలలో కొలువుదీరి ఉన్న మల్లేశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ఈ పరిసర ప్రాంత ప్రజలు విశ్వసిస్తూ ఉంటారు. ప్రకృతి అందాల నడుమ కొలువుదీరిన మల్లన్న స్వామి ఆలయ ప్రదేశం చూస్తే ఆనందం కలగక మానదనే చెప్పాలి.

**మహాశివరాత్రికి గ్రామ యువకుల ఏర్పాట్లు...**

మహాశివరాత్రి సందర్భముగా గుమ్మకోట యువకులు అభివృద్ధి కమిటీగా ఏర్పడి ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి చెట్లు తుప్పలను తొలగించి బార్కెట్లను ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినం రోజున మల్లేశ్వర స్వామి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు మజ్జిగ, పులిహోర, మరియు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు.

ఈ ఆలయానికి వెళ్లాలంటే....

అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, గుమ్మకోటకు ఆనుకుని ఉన్న ఎత్తైన పర్వతాల నడుమ గుమ్మకోటకు మూడు కిలోమీటర్ల కొండలపై గుమ్మకోట నుండి బూర్జవలస, పాచిపెంటకు వెళ్లేందుకు నూతనంగా నిర్మిస్తున్న రహదారిలో కొండల మార్గంలో సెలయేర్ల మధ్య ఈ ఆలయం



ఉంది ఈ ఆలయంలో గల మల్లేశ్వర స్వామిని దర్శించుకునేందుకు విజయనగరం, విశాఖపట్నం నుండి వచ్చేవారు ఎస్ కోట నుండి కాశీపట్నం మీదుగా తుమ్మానవలస వద్ద గుమ్మకోటకు వెళ్లే రహదారిలో



ప్రయాణించి గుమ్మకోటకు చేరుకోవాలి. అక్కడ నుంచి నూతనంగా నిర్మిస్తున్న ఘాట్ రోడ్డు మూడు కిలోమీటర్ల ప్రయాణిస్తే ఈ మల్లేశ్వర స్వామి ఆలయ దర్శనం లభిస్తుంది.

## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా..

# విద్యార్థులకు బోధన చేయాలి..

**బాపట్ల, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** మారుతున్న పరిస్థితులుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా భోదన చేయాలని డిప్యూటీ కలెక్టర్ బాపట్లసమగ్ర శిక్షా అడిషినల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఎం. నాగిరెడ్డి సూచించారు. బుధవారం స్థానిక సమగ్ర శిక్షా కార్యాలయం లో టీచ్ టూల్ బాపట్ల పరిధిలోని టీచ్ టూల్ అబ్జర్వర్స్ సమీక్షా సమావేశం లో ఆయన పాల్గొని టీచ్ టూల్ పరిశీలకులకు పలు సూచనలు చేశారు. ఎ పనిచేసిన అంకిత భావంతో పనిచేయాలని పేర్కొన్నారు.టీచ్ టూల్ లో శిక్షణ పొందిన శిక్షకులు త్వరగా ఉపాధ్యాయుల తరగతి గది పరిశీలనలు పూర్తి చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం, సమగ్ర శిక్షా వారు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు ను వినియోగించుకొని విద్యా ర్థులను ఉన్నత%శీ%గా తీర్చి దిద్దాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రేరణతో కూడిన అభ్యసన కార్యక్రమాలు ఉంటాయని శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, సి. ఆర్. ఎం. టి లు, పి. టి. ఐ లు ఉంటారని వీరిద్వారా నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు.పిల్లల్లో అవగాహన సమర్థ విద్యా బోధన ద్వారా సమర్థ వంతమైన సత్ఫలితాలు రాబట్ట వచ్చన్నారు. టీచ్ టూల్ రాష్టపరిశీలకులు అబ్రహంలింకన్ మాట్లాడుతూ పరిశీలకులు సత్వరమే తమ కు కేటాయిచ్చిన



పాఠశాలల్లో ని ఉపాధ్యాయులును తరగతి గది పరిశీలన అభ్యసన కార్య క్రమాలను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్బంగా పలువురు పరిశీలకులు చెప్పిన సమస్యలుకు ఆయ న సందేహలను నివృత్తి చేసారు. సమావేశం లో బాపట్ల సమగ్ర శిక్షా ఏ ఎం ఓ డాక్టర్ బి. మోజెస్, టెక్నికల్ పరిశీలకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ మృతి పట్ల సంతాపం తెలియచేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** దేశ సేవలో మరువలేని త్యాగంతో నేను సైతం అంటూ ముందుకెళ్లి అసువులు బాసిన బాపట్ల నియోజకవర్గం లోని పిట్టల వాని పాలెం గౌడ పాలెం కు చెందిన సైనికుడు పరిశా వెంకటేష్ అమరుడుగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు చిన్న వయసులోనే దేశ సేవకు అంకితమై పనిచేయటం గర్వ కారణమని తెలిపారు రాజస్థాన్ లో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో అనుకోని సంఘటన వలన మృత్యువాత పడటం బాధ కలిగిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు వెంకటేష్ సోదరుడు కూడా సైన్యంలో పనిచేయటం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ బుధవారం గౌడ పాలెం లో ఉన్న వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కుటుంబం దేశా సేవకు పునరంకితమై పనిచేస్తుందన్నారు మంచి భవిష్యత్తు ఉన్న వెంకటేష్ ను ఆ కుటుంబం కోల్పోవడం విచారంగా ఉందని చెప్పారు అనంతరం వెంకటేష్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు ఆ కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా తెలియజేశారు

## ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి శిక్షణ తరగతులు

**కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ నాగేశ్వరరావు-**



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 19: ( ప్రజా జ్యోతి )** స్టాఫ్ రిపోర్టర్ ప్రత్తిపాడు పూర్వపు ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి అంగన్వాడీలకు జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన ధర్మవరం హైస్కూల్లో జరుగుతున్న అంగన్వాడి టీచర్ల ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలలో మానసిక వికాసం అభ్యసనా నైపుణ్యాలను పెంపొందించుటకు ఈ ట్రైనింగ్ ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాజబాబు, సూపర్వైజర్ ఎన్. వరలక్ష్మి, చక్రవేణి తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నించే గొంతును గెలిపించుకుందామ్..పీడీఎఫ్

**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్:** రాము ఉత్తరాంధ్ర ఉపాధ్యయ ఎం ల్ సి గా పోటీ చేస్తున్న కోరెడ్ల విజయ గౌరి మద్దతుగా తమ మొదటి ప్రధాన్యతా ఓటు వేసి గెలిపించవలసిందిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గునూరు.వెంకటరావు కోరారు ఈ కార్యక్రమంలో ఎల్. కోట, వేపాడ వివిధ పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు.. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఉపాధ్యాయుల పక్షం ఉండి పోరాటం చేయడం కోరెడ్ల విజయ గౌరి నైజం.. ఏ ఉపాధ్యాయుల సమస్యలైనా ఉక్కు పిడికిలి బిగించి నేను సైతం అని ముందుకు నడిపించడంలో ఆమె పోరాట పటిమ చూపించారు అని ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా సమాజంలో అణగారిన వర్గాలు అభ్యున్నతి కోసం అనేక ప్రజా సంఘాలతో కలిసి పోరాటం చేసిన ఆదర్శనీయులు అయిన కోరెడ్ల విజయగౌరి ఎమ్మెల్సీ గా గెలిపించుకోవడం మన అందరికి అవసరం అని తెలియజేసారు.. నిజాయితీగా, మనః సాక్షి ప్రకారం ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్ .కోట యుటిఎఫ్ నాయకులు ,జి బంగారు నాయుడు , ఎం.వి సూర్య నారాయణ, జి వి రమణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పీ.రాంప్రసాద్, ఎల్. కోట, నుండి గాడి .రవి కుమార్ త్రినాధ్ చంద్, %ఎష్ట్ర%. రామసన్యాసిరావు, వేపాడ మండలం నుండి రావాడ రామసత్యం, ఐ.జగదీశ్వరరావు. డి. ప్రసాద్ , పీ.నాయుడు, ఆర్ చెల్లం నాయుడు. నల్ల. శ్రీరాములు సీఐటీయూ జిల్లా నాయకుడు చల్లా.జగన్ పాల్గొన్నారు..







## వాహనాల తనిఖీ చేపట్టిన అర్బన్ సీఐ రాజగోపాల్



**బద్వేల్, ఫిబ్రవరి 19,(ప్రజా జ్యోతి న్యూస్ ):** బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నందు బద్వేల్ అర్బన్ సీఐ రాజగోపాల్ బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్బంగా సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబందించిన పత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. వాహనాల తనిఖీలలో సిఐ రాజగోపాల్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కా గృహాల నిర్మాణంలో.. ప్రభుత్వ లక్ష్యాన్ని చేరాలి..

**జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్..**

**గృహ నిర్మాణ శాఖ అధికారుల సమీక్షలో జెసి ఆదేశాలు**





**బాపట్ల, ఫిబ్రవరి 19 )ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గృహ నిర్మాణాలపై కలెక్టరేట్లో సంబంధిత శాఖ అధికారులతో బుధవారం ఆయనసమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి త్రైమాసంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు. ప్రస్తుతం 290 మాత్రమే పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. మిగినవన్ని మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన విధంగా 90 పని దినాలు చూపించి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఇంటికి ఉండాలన్నారు. నిర్మాణమైన గృహాలలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే అలాంటి వారికీ త్వరగా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇళ్ళు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలు జరిగిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. లబ్ధిదారులను చైతన్యపరిచడం, గృహాలు నిర్మించుకునేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చొరవ..

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఆగస్టు నాటికి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం ప్రతిపాదించిన పనులు కార్యరూపం దాల్చాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పర్యాటక కమిటీ సమావేశం కలెక్టర్ పి. ప్రశాంతి అధ్యక్షతన జరిగింది. ఇంచార్జి జిల్లా ఫారెస్ట్ అధికారి రవీంద్ర దామా, జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి వివిధ ఏజెన్సీ లను గుర్తించి ప్రత్యేక ప్రతిపాదనలతో చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి 216-ఏ పర్యటక ప్రాంతంగా నర్సరీల స్టాల్స్‌ను అభివృద్ధి చేయడానికి ఆసక్తి చూపుతున్న వారిని గుర్తించాలన్నారు. కడియం నర్సరీలు, ఫ్లవర్ మార్కెట్ వర్గాలు, స్వయం సహక సంఘాలు, చేనేత కుటుంబాలను గుర్తించి లీజ్ పద్ధతిలో షాప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పొట్టిలంక నుండి కడియావు లంక వరకు కేటాయించబడిన స్టాల్స్ నిర్దిష్టమైన పరిణామంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే సమయంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నీరు, విద్యుత్, సిసి కెమెరా సౌకర్యం కల్పించాలని సూచించారు. లీజు ధర విషయంలో కమిటీ మరోసారి సమావేశాన్ని నిర్వహించి లీజు ధరను నిర్ణయించాలన్నారు. ఆసక్తి చూపుతున్న వర్గాల నుంచి దరఖాస్తులని స్వీకరించే విషయంలో నర్సరీ అసోసియేషన్ అభ్యర్థించిన బిడ్డింగ్ సమయం దరఖాస్తుల ఆహ్వానాల కోసం తగిన సమయం



ఇవ్వాలని స్పష్టం చేశారు. సాధ్యత అంశాల మేరకు పర్యాటక రంగం అభివృద్ధికి దశల వారీగా ప్రణాళికలతో కూడిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కడియపులంక ప్రాంతంలో బోటింగ్ సౌకర్యం ఒక కిలో మీటర్ తో చేపట్టి, దశల వారీగా నిడివి పెంచాలన్నారు. వేమగిరి నుండి కడియపులంక కెనాల్ వరకు 10 సీట్ల డీలక్స్ బోట్స్ ఏర్పాటు శిల్పారామం సొసైటీని అభివృద్ధి చేసేందుకు కడియపు లంకలో అనువైన భూమిని గుర్తించాలన్నారు. హేవ్‌లాక్ వంతెన కోసం మార్పిడి ప్రక్రియను , టూరిజం బడ్జెట్ హోటల్‌ను అభివృద్ధి చేయడానికి , 5 స్టార్ హోటల్ నిర్మాణానికి భూమిని గుర్తించడం, బ్రిడ్జ్ లంక ద్వీపంలో టూరిజం అడ్వెంచర్ కార్యకలాపాలను , ఫ్లోటింగ్ రెస్టారెంట్ నిర్వహణ కార్యకలాపాలు , ట్రీ హట్స్, గ్లాస్ హౌస్ లతో కూడి పర్యటక ప్రాంతాలు గా తీర్చిదిద్దాలన్నారు. కడియం నర్సరీ లకు సంబంధించిన కొత్త కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పుణ్యక్షేత్రం తదితర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి చెందిన డీపీఆర్ లు సిద్ధం చేయాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. నగర వనం తదితర పర్యాటక ప్రదేశాల్లో అభివృద్ధి, విడిది , సాహస క్రీడలు ఏర్పాటు చేయాలని సూచించారు.రంపచోడవరం పరిధిలో ఈకో టూరిజం ఆధారిత ప్రాజెక్టు లతో కూడిన పలు అభివృద్ధి పనులు ఈ ప్రాంతానికి అనువైన వాటిని అడాప్ట్ చేసుకోవడానికి సాధ్య సాధ్యాలు ప్రతిపాదనలు, నగర పాలక సంస్థ కమీషనర్ తో సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రాజెక్టు నివేదిక అందచేయాలని డి ఎఫ్ వో రవీంద్ర దామా ను కోరారు. సమావేశం లో ఇంచార్జి జిల్లా ఫారెస్ట్ అధికారి రవీంద్ర దామా, జిల్లా రెవిన్యూ అధికారి టీ సీతారామ మూర్తి , జిల్లా పర్యటన అధికారి పి వెంకట చలం, జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి ఏ. దుర్గేష్. ఇరిగేషన్ ఎస్ ఈ కే. గోపీనాథ్ , కడియం నర్సరీ నూతన అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప , ఆర్ ఎం సి అదనపు కమీషనర్ పివి రామలింగేశ్వర, ఆర్ ఎం సి ఎస్ ఈ – జీ. పాండురంగ రావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ బి సుజాత కుమారి, కడియం ఇంచార్జి తసీల్దార్ సునీల్ , ఎంపీడీవో టూరిజాం అధికారులు, వివిధ ఏజెన్సీ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాపట్లలో ప్రచారం చేపట్టిన రాష్ట్ర మంత్రులు

రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 19:( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ లో జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులతో బుధవారం బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్న మీటింగ్ హాల్లో సమావేశమైయ్యారు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తూ రాష్ట్రాన్ని మంచి మార్గంలో నడిపిస్తున్నారని చెప్పారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎమ్మెల్యే సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ గతంలో మంత్రిగా ప్రజలకు ఎంతో సేవ చేసిన వ్యక్తి అని కొనియాడారు అలాంటి వ్యక్తిని మరల పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే రానున్న రోజుల్లో ఉద్యోగస్తులకు గాని ప్రజలకు గాని మంచి ఓనర్లు తీసుకొచ్చి కృషి చేసే వ్యక్తిని గొట్టిపాటి రవి తెలిపారు అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మీద గొప్ప నమ్మకం ఉంచి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అఖండ మెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని మంత్రి తెలిపారు గత ప్రభుత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధిని విస్మరించడం జరిగిందని చెప్పారు ముఖ్యమంత్రి వీటన్నిటిని మరల పరిశీలించి ప్రజలకు అందుబాటులోకి ఈ రంగాలను తీసుకురావడానికి గట్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు విద్యా వ్యవస్థలు మంచి మార్పులు తీసుకొచ్చి వారు చదువుకున్న తర్వాత వ్యాపారంలోనూ ఉద్యోగాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీర్చిదిద్దేలా కృషి చేస్తుందన్నారు అంతేకాకుండా ఈ ఐదు సంవత్సరాలు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి తెలియజేశారు ఏడు నెలల్లో 7 లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలిపారు అలాంటి వ్యక్తి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి బలపరిచిన అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గ్రాడ్యుట్స్ టీచర్లు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని చెప్పారు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ వంతు కృషి చేసి ఎక్కడెక్కడ పట్టబద్రులు ఉన్నారో వారికి కూటమి ప్రభుత్వం ఈ ఏడు నెలలు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చెప్పి వారికి ఎమ్మెల్సీ ఓటు ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించి ఎమ్మెల్సీ గెలుపు దిశగా కృషి చేసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ ఆప్ కో చైర్మన్ సజ్జా హేమలత తెలుగుదేశం పార్టీ నాయకులు చీరాల గోవర్ధన్ రెడ్డి బాపట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బాల నారాయణ బాపట్ల మండలం బీజేపీ అధ్యక్షులు శ్రీరామయ్య మరియు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మళ్లీ ఉగాదికి మారిందా...

**గుంటూరు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇంకా జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవ్వడం లేదు. తొలుత సంక్రాంతి తర్వాత జిల్లా పర్యటనలు చేస్తానన్న జగన్ తర్వాత దానిని వాయిదా వేశారు. ఇప్పుడు ఉగాది తర్వాత నుంచి జగన్ పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉగాది తర్వాత జగన్ పర్యటనలు ఉంటాయన్న గ్యారంటీ అయితే లేదు. ఎందుకంటే దీనిపై అధికారిక పర్యటన ఇంత వరకూ వెలువడలేదు. అంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది తర్వాతనే ఆయన జనంలోకి వెళ్లాలని భావిస్తున్నారా? లేక మరికొంత కాలం వెయిట్ చేస్తారా? అన్న క్లారిటీ పార్టీ నేతలకే లేదు. ఎందుకంటే పదిహేను రోజులకొకసారి తాడేపల్లికి వస్తున్న జగన్ జిల్లా నేతలతో పార్టీ కార్యాలయంలోనే సమావేశాలవుతున్నారు. సమావేశాల్లో మాత్రం ఈసారి మనదే అధికారమంటూ గట్టిగానే భరోసా ఇస్తున్నారు. హామీలు అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వం ఉన్న కొద్దో గొప్పో ప్రజల్లో ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకునే ప్రయత్నం మాత్రం జగన్ చేయడం లేదు. మీడియా సమావేశాలతో కాలక్షేపం చేస్తున్నారు. మరొకవైపు పార్టీ నేతలు వరస బెట్టి వెళ్లిపోతున్నారు. కూటమి పార్టీల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల కార్యకర్తలు, నేతల మధ్య విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ పర్యటన ఎంత త్వరగా ఉంటే అంత మేలు జరుగుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. జగన్ సభలకు, రోడ్ షోలకు భారీగా జనం వస్తారని తెలుసు. దానిని చూసైనా నేతలు పార్టీని విడిచి వెళ్లకుండా ఆగే అవకాశముందని సీనియర్ నేతలు చెబుతున్నారు.నిదానమే ప్రధానం అనే సామెత రహదారిపై వాహనాలకు సరిపోతుంది తప్పించి రాజకీయాల్లో అది వర్తించదు. ఎందుకంటే ఎప్పటికప్పుడు అధికార పార్టీని ఇరుకున పెడుతూ ప్రజలకు తాము అండగా ఉన్నామన్న సంకేతాలను బలంగా పంపించిన నాడే జనం నమ్ముతారు. పార్టీ వైపు నిలబడతారు. హామీలు అమలయిన తర్వాత జగన్ జిల్లాల పర్యటనలు చేసినా పెద్దగా ఫలితం ఉండదు. ముందుగానే పర్యటనలు చేసి హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం జగన్ దెబ్బకు దిగి వచ్చిందనైనా కొంత మంది ప్రజలు నమ్మే అవకాశముంది. గత ఎన్నికల్లో పూర్తిగా బలహీనపడి తక్కువ స్థానాలు వచ్చినజిల్లాలకు వెళ్లి అక్కడి నుంచి యాత్రలను ప్రారంభిస్తేనే పార్టీ నిలబడుతుంది. కానీ జగన్ కు మాత్రం ఆ ఆలోచన లేనట్లుంది. లండన్ పర్యటనతో సంక్రాంతి తర్వాత చేస్తానని చెప్పిన పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఉగాది అని అంటున్నారు. అప్పటికీ ఏ అవాంతరాలు వస్తాయో ఎవరికీ తెలియదు. అందుకే జనంలో ఉండటమే మేలన్నది నేతల అభిప్రాయం అయినప్పటికీ జగన్ మాత్రం ఇంకా తన జిల్లాల పర్యటనకు రోడ్ మ్యాప్ ను తయారు చేసుకోలేదు. జిల్లాల్లో పార్టీ నాయకత్వం బలపడాలన్నా, క్షేత్రస్థాయిలో క్యాడర్ లో ధైర్యం పెరగాలన్నా జగన్ పర్యటనలు అనివార్యమంటున్నారు.

## యనమలకు ఆల్ హ్యాపీస్ కు అడ్డంకులు

**కాకినాడ :** మాజీ మంత్రి యనమల రామకృష్ణుడికి తుని నియోజకవర్గంలో పట్టు చిక్కడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. తిరుపతి కార్పొరేషన్ లో డిప్యూటీ మేయర్, పిడుగురాళ్ల వైస్ ఛైర్మన్ పదవిని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. కానీ తుని విషయానికి వచ్చేసరికి రామకృష్ణుడు ఎత్తులు పారడం లేదు. సుదీర్ఘకాలం తునిని టీడీపీ గెలుచుకుందనుకున్నా ఆనందం, తన కుమార్తె తుని ఎమ్మెల్యే అయిందన్న సంతోషం కన్నా ఈ వైస్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకోలేకపోతున్నాననే బాధ యనమలలో ఎక్కువగా కనిపిస్తుంది. తాజాగా ఈరోజు కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. సమయం మించిపోవడంతో నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. ఉదయం నుంచి తునిలో హైడ్రామా నడిచింది. టీడీపీకి చెందిన కౌన్సిలర్లు అందరూ కౌన్సిల్ హాలుకు చేరుకున్నా వైసీపీ కౌన్సిలర్లు మాత్రం హాజరు కాలేదు. వైసీపీ కౌన్సిలర్లందరూ... మాజీ మంత్రి దాడి శెట్టి రాజా తన పార్టీకి చెందిన కౌన్సిలర్లతో ఉన్నారు. ఆయన నుంచి బయటకు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. ఇప్పటి వరకూ మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగో సారి అయినా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నేడు కూడా వాయిదా పడటంతో తిరిగి ఈ ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారన్నది తెలియాల్సి ఉంది. తునిలో పట్టు పెంచుకుని పార్టీలో తన సత్తా చాటుదామనుకుంటున్న యనమల రామకృష్ణుడికి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా చుక్కలు చూపిస్తున్నారు. తన వర్గంలో ఉన్న కౌన్సిలర్లు ఎటూ వెళ్లకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కోడిపిల్లలకు తల్లి కాపలా కాచుకుంటున్నట్లు కాపాడుకుంటున్నారు. దీంతో యనమలకు తుని మున్సిపాలిటీలో ఊపిరి సలపడం లేదు. అప్పటికీ పది మంది కౌన్సిలర్లు వైసీపీ నుంచి వెళ్లిపోయారు. అయితే మిగిలిన వారు వెళ్లకుండా తన పట్టును కాపాడుకుంటున్నారు. దీంతో అధికారాన్ని ఉపయోగించుకుని ఎన్నో ప్రయోగాలు చేస్తున్నా ఫలవంతం కావడం లేదు. తుని మున్సిపల్ ఛైర్మన్ పదవిని చేజిక్కించుకున్న తర్వాత పార్టీ హైకమాండ్ తన వైపు చూస్తుందని యనమల రామకృష్ణుడు భావించారు. ఇప్పటికే యనమల రామకృష్ణుడుకు పార్టీ అధినాయకత్వానికి మధ్య గ్యాప్ బాగా పెరిగింది. యనమల కుటుంబంలో అనేక మందికి టిక్కెట్లు ఇచ్చినప్పటికీ తనకు ఇంకా మంత్రి పదవి కావాలని పట్టుబట్టడం ఏంటన్నది పార్టీ అధినాయతక్వం ప్రశ్నిస్తున్నది. అదే సమయంలో తాను సీనియర్ గా పార్టీకి ఎంతో సేవలు చేశానని, కష్ట సమయంలో వెన్నుదన్నుగా ఉన్నానని, అలాంటి తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమేంటన్నది యనమల రామకృష్ణుడి సూటి ప్రశ్న గా ఉంది. యనమల బీసీలకు అనుకూలంగా, కాకినాడ పోర్టుపై చేసిన కామెంట్స్ కూడా

## నియోజవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం



**ప్రత్తిపాడు ఫిబ్రవరి 19: (ప్రజా జ్యోతి) రిపోర్టర్ వీరబాబు** ప్రతిపాడు మండలంలోని ఓమ్మంగి గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన సుంకర వెంకన్న కుటుంబాన్ని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం దంపతులు , ముద్రగడ గిరిబాబు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రత్తిపాడులో పిల్లా చిట్టబ్బాయి కుమారుడు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించడంతో చిట్టబ్బాయి కుటుంబాన్ని ముద్రగడ పరామర్శించారు. రౌతులపూడి మండలం ఏ. మల్లవరం గ్రామంలో ముద్రగడ పద్మనాభం పర్యటించారు. ఇటీవల కాలంలో మరణించిన కాకి సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నియోజకవర్గంలో నన్ను ఎమ్మెల్యేగా మంత్రిగా ఎంపీగా రాజకీయాల్లో ఈ గుర్తింపు ఉంది అంటే అది ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు దే అని ముద్రగడ గుర్తు చేసుకున్నారు. ముద్రగడను రౌతులపూడిలో వైసీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు కలిశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వైస్ ఎంపీపీ బంకు శ్రీను ,జెడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, వాసిరెడ్డి జమీల్, అంకంరెడ్డి సతీష్,కాకి నాని , గుడాల వెంకటరత్నం, సలాది కృష్ణ, అద్దె చిట్టి కొండ, గోళ్ళ శేఖర్ బాబు తదితరులు పరామర్శించారు

## మలుపులు తిరుగుతున్న వంశీ కేసు

**బ్లాస్టింగ్ ఇస్తామన్న వైసీపీ**
**వంశీ ఇంటికి వెళ్లిన సీసీటీవీ ఫుటేజ్ రిలీజ్**

**విజయవాడ :** మంగళవారం సాయత్రం ఏడు గంటలకు బ్లాస్టింగ్ విషయాన్ని వెల్లడిస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం ఏడుగంటలకు ఓ పోస్టు పెట్టింది. వంశీ అరెస్టు లక్ష్యంగా చంద్రబాబు సర్కార్ కుట్రలు చేసిందని సత్యవర్ధన్ కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్ ను బయట పెట్టారు. గన్నవరం కేసులో కట్టుకథలు, కల్పితాలు, తప్పుడు సాక్ష్యాలు, అక్రమ అరెస్టులు అని మండిపడింది. దానికి కోర్టు ముందు సత్యవర్ధన్ స్టేట్‌మెంటే అందుకు నిదర్శనమని తెలిపింది. చంద్రబాబు సర్కార్ కుట్రను సత్యవర్ధన్ ఫిబ్రవరి 10, 2025 నాటు సత్యవర్ధన్ ఇచ్చిన స్టేట్‌మెంటే సాక్ష్యమని తెలిపింది. ఘటన జరిగిన సమయంలో తాను అక్కడలేనన్న సత్యవర్ధన్ స్టేట్ మెంట్లో చెప్పారు. టీడీపీ నాయకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం ఈ కేసులో సాక్షిగా తన వద్ద సంతకం తీసుకున్నాడని సత్యవర్ధన్ తెలిపారు. ఇలా తాను కోర్టు ముందుకు వచ్చి స్టేట్ మెంట్ ఇవ్వడానికి తనను ఎవరూ బలవంతం పెట్టలేదని కూడా కోర్టులో సత్యవర్ధన్ వెల్లడించారని వైసీపీ తెలిపింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేయలేదు. ఆయన ఫిర్యాదుదారు అయిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి ..కేసును వెనక్కి తీసుకునేలా చేశారన్న కారణంతో అరెస్టు చేశారు. అయితే హఠాత్తుగా ఆయన పేరును గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో చేర్చి అరెస్టు చేశారని వైసీపీ అంటోంది. ఫిర్యాదుదారు సత్యవర్ధన్ తో బెదిరించి ఆ స్టేట్ మెంట్ ఇప్పించారని టీడీపీ ఆరోపిస్తోంది. ఇప్పటికే సత్యవర్ధన్ ను వంశీ తీసుకెళ్తున్న దృశ్యాలను ఆ పార్టీ విడుదల చేసింది. సత్యవర్ధన్ కోర్టులో అలాంటి స్టేట్ మెంట్ ఇచ్చారని తెలిసిన తర్వాతనే ఈ వివాదం అంతా జరుగుతోంది.కొత్తగా ఇలా స్టేట్ మెంట్ ఇచ్చారని వైసీపీ బ్లాస్టింగ్ అని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది.

**కిడ్నాప్ సీసీటీవీ రిలీజ్**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నేతలతో పాటు జగన్ చేస్తున్న ఆరోపణల్ని టీడీపీ నేతుల ఖండించారు. ఫిర్యాదు దారు అయిన సత్యవర్ధన్ తో కేసును వెనక్కి తీసుకునేందుకు వంశీ కుట్రకు పాల్పడ్డారన్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి..డబ్బులు ఆశ చూపి కేసును విత్ డ్రా చేసుకునేలా చేశారన్నారు. దానికి సంబంధించి వంశీ అనుచరులు .. సత్యవర్ధన్ ను.. వంశీ ఇంటికి తీసుకెళ్తున్న సీసీ టీవీ దృశ్యాలను విడుదల చేశారు. విజయవాడ కోర్టులో సత్యవర్ధన్ కేసును ఉపసంహరించుకునేలా చేసేందుకు సత్యవర్ధన్ ను ముందుగా ఆయన అనుచరులు పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయనను తీసుకుని హైదరాబాద్ లోని మైహోమ్ భూజాలోని ఇంట్లోకి వెళ్లారు. అక్కడ సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను టీడీపీ నేతలు ప్రదర్శించారు. లిఫ్టులో సత్యవర్ధన్ ను వంశీ అనుచరులు తీసుకెళ్తున్న దృశ్యాలు ఉన్నాయి. కిడ్నాప్ చేసి తీసుకెళ్లి బెదిరిచి.. డబ్బులు ఆశ చూపి.. ఫిర్యాదును వెనక్కి తీసుకునేలా చేశారని టీడీపీ స్పష్టం చేశారు. పూర్తి ఆధారాలతోనే కేసులు నమోదు చేశారన్నారు. ఓ ఫిర్యాదుదారును .. ఓ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని ప్రభావితం చేయడం తీవ్ర నేరం అవుతుంది. ఇటీవల మోహన్ బాబు తన ఇంట్లోకి దూసుకు వచ్చిన జర్నలిస్టుపై దాడి చేశారు. ఆ తర్వాత ఆయనను పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లారు. అది పెద్ద వివాదం అయింది. ఆయన ఫిర్యాదు దారుడును బెదిరించడానికో..త ప్రలోభ పెట్టడానికో వెళ్లారన్న విమర్శలు వచ్చాయి. పోలీసులు కూడా ఈ అంసాన్ని సీరియస్ గా తీసుకున్నారు. అయితే తాను కేవలం క్షమాపణ చెప్పడానికి వెళ్లానని మోహన్ బాబు కోర్టులో వాదించారు ఇక్కడ ఫిర్యాదుదారుడ్ని వంశీ అనుచరులు నేరుగా ఆయన ఇంటికి బలవంతంగా తీసుకెళ్లడం.. తర్వాత ఆజ్ఞాతంలో ఉంచడం వంటివి చూస్తే వల్లభనేని వంశీ విషయంలో పక్కా ఆధారాలతో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో వల్లభనేని వంశీకి చెందిన ఆర్థిక పరమైన వ్యవహారాలను కూడా పోలీసులు వెలికి తీస్తున్నట్లుగా తెలుస్తోంది. పోలీసులపై నిందలు వేయడంతో పోలీసులు మరింత సీరియస్ గా ఈ కేసును విచారణ జరుపుతున్నట్లుగా చెబుతున్నారు.

## వైసీపీలో సంతోషమేనా...

**విజయవాడ :** మొన్నటి ఎన్నికలలో గెలిచి చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారనిపిస్తుంది. ఓడి జగన్ ఆనందంగా ఉన్నారనిపిస్తోంది. ఎందుకంటే రాజకీయాలు తెలిసిన వారు ఎవరైనా ఏపీలో ప్రస్తుత పరిస్థితులు ఖజానాలో ఉన్న సొమ్ములు చూస్తే ఓడిపోయి జగన్ ఖుషీగా ఉన్నారని చెప్పకతప్పదు. అదే గెలిచి చంద్రబాబు ఆనందంగా ఎంత మాత్రం లేరని కూడా అంతే రీతిలో చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వాన్ని శాసించే పరిస్థితి ఉన్నా ఆ పరిస్థితి ఏపీలో ఏ పార్టీ నేతలకు లేదు. ఎవరి ఇబ్బందులు వారివి. పార్టీకి రాజకీయంగా ప్రయోజనం దక్కాలంటే బీజేపీతో కలసి నడవక తప్పని పరిస్థితి చంద్రబాబుది. అలాగే వైసీపీ అధినేత జగన్ పరిస్థితి కూడా దాదాపు అంతే. బీజేపీని వ్యతిరేకించే పరిస్థితి జగన్ కు లేదు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా సరిపోవు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలంటే వేల కోట్ల రూపాయల నిధుల అవసరమవుతుంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎలాగోలా అమలు చేయాలని చంద్రబాబు భావిస్తున్నా ఇది ప్రభుత్వానికి ఏడాదికి ఏడాది భారం పెరుగుతూనే ఉంటుంది. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఇరవై వేలు, తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి పదిహేను వేలు ప్రతి ఏటా ఇవ్వాల్సి ఉంటుంది. ఇది వేల కోట్ల రూపాయల్లోనే ఉంటుంది. ఇక మహిళల ఉచిత బస్సు ప్రయాణం కూడా నెలకు వందల కోట్ల మోపు కానుందిఅందుకే అర్హుల జాబితాల్లో కోతలు విధించే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీలయినంత ఆర్థిక భారం తగ్గించుకుంటే గాని సర్కార్ బండి ముందుకు నడవదు.

## క్షేత్రస్థాయిలో రెవెన్యూ

# సదస్సుల అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





- : అర్జీదారుని రస్తా విషయమై సమగ్రంగా జిల్లా కలెక్టర్ పరిశీలన
- : ప్లాన్ మార్క్ ప్రకారం రస్తా చూపించాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : ఆత్మకూరు మండలం మదిగుబ్బలో రెవెన్యూ సదస్సుల గ్రామసభ అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, ఫిబ్రవరి 19:** క్షేత్రస్థాయిలో రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన (పీజీఆర్ఎస్) అర్జీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. బుధవారం ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామ పరిధిలో రెవెన్యూ సదస్సుల సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో వచ్చిన అర్జీని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అర్జీదారుడి రస్తా విషయమై సమగ్రంగా పరిశీలన చేశారు.

- ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామానికి చెందిన జింకల నరసింహులు s/o జింకల నరసింహుడు అనే వ్యక్తి 19.12.2024న గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల గ్రామసభలో సర్వేనెంబర్ 120/1 లో ఉన్న 6.50 ఎకరాల తమ భూమికి రస్తా చూపించాలని, భూమిలో సాగు చేసుకునేందుకు ఇతరులు అడ్డుపడుతున్నారని అర్జీని అందించారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సంబంధిత పొలంలో పర్యటన చేసి అర్జీదారుల రస్తావివాదంపై సమగ్రంగా వివరాలు ఆరా తీశారు. అర్జీదారులు, ప్రతివాదులతో మాట్లాడుతూ అన్ని వివరాలను పూర్తిస్థాయిలో ఇరువురితో అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా గ్రామ మ్యాప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో సదరు అర్జీదారులకు రస్తా వివాదం ఉండడం జరిగిందని, ఇద్దరు వ్యక్తుల మధ్య విస్తీర్ణంలో తేడాలు ఉన్నాయని, అన్ని పరిశీలించి ప్లాన్ మార్క్ ప్రకారం రస్తా చూపించాలని అనంతపురం ఆర్డీఓ, మండల తహసిల్దార్ ని ఆదేశించారు. మిగిలిన భూమికి సంబంధించి చట్ట ప్రకారం ఎవరికి అయితే హక్కులు ఉంటాయో వారికి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ఎవరు ఎలాంటి గొడవలు చేయకూడదని, ప్రభుత్వ అధికారులు చట్ట ప్రకారం పని చేస్తారన్నారు. భూమి సర్వే సందేహాలకు సంబంధించి ఎఫ్ లైన్ పిటిషన్ ను సంబంధిత వ్యక్తులతో సచివాలయంలో దరఖాస్తు చేయించాలన్నారు.

- ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, తహసీల్దార్ లక్ష్మి నాయక్, ఎంపిడిఓ లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ మధుర, విలేజ్ సర్వేయర్ ప్రియ, వీఆర్వో వీరాంజనేయులు, వీఆర్ఏలు సర్దాని, శ్రీకాంత్, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత మహోత్సవం.. పోటెత్తిన మహిళలు

- ఇప్పటి వరకు రూ. 35 లక్షల ఆదాయం
- 10 వేల మంది సందర్శన
- నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా





**అమరావతి, ఫిబ్రవరి 19):** ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన "గ్రామీణ భారత మహోత్సవం %-% ఆంధ్రప్రదేశ్ 2025" విజయవాడ లోని మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రారంభించిన మహోత్సవంకు మంచి స్పందన వచ్చిందని నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ప్రదర్శన ను ఇప్పటి వరకు 10 వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోళ్ల ద్వారా రూ. 35 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. నగర ప్రజలతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచి నైపుణ్యం కలిగిన చేనేత, హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 24 తో ముగియనున్నదని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ , కాటన్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై ఓ.ఎఫ్.పీ.వో పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నా యని వెల్లడించారు.

# రేపు పరశురాం పాత్రో పుస్తకావిష్కరణ



సర్ రావు బహదూర్ అన్నెపు పరశురాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ ఫిబ్రవరి 20వ తేదీన శాంతి కన్వెన్షన్ హాల్లో జరుగుతుందని దాన్ని జయప్రదం చేయాలని పుస్తక కమిటీ చైర్మన్ బుడుమూరు శ్రీరామమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఓ ప్రైవేటు సమావేశ మందిరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రచయిత గూన అప్పారావు మాట్లాడుతూ సంస్కరణలకు ఆద్యుడు, సంఘసంస్కర్త, ఉద్యమ నేత అన్నెపు పరశురాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యరావు మాట్లాడుతూ అనేక విశేషాలతో కూడిన పుస్తకాన్ని పరిశోధనాత్మకంగా అనేకంశాలను వెలికి తీసి మొట్టమొదటిసారిగా ఈ పుస్తకాన్ని భవిష్యత్ తరాలకు అందజేయడం కోసం కృషిచేస్తున్న రచయిత గూన అప్పారావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ మెంబర్ బి.వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆమదాలవలస ఎమ్మెల్యే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పి.యు.సి.) చైర్మన్ కూన రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ నిర్వహిస్తున్నామన్నారు. అన్నెపు పరశురాం పాత్రో తన జీవితకాలంలో అనేక సంస్కరణలకు ఆధ్యుడని అట్లాంటి మహనీయుని చరిత్రను భవిష్యత్ తరాలకు అందజేయడం కోసం కృషి చేసే క్రమంలో అనేకమంది పెద్దలు పురుషోదకులు సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, కళింగ కల్చరల్ క్లబ్ మెంబర్ సీపాన రామారావు మాట్లాడుతూ గురువారం జరిగే అన్నెపు పరశురాం పాత్రో పుస్తకావిష్కరణ మహోత్సవానికి పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పట్టపగలే ఆంజనేయ స్వామి హుండీ చోరీ



**కోనసీమ జిల్లా ఫిబ్రవరి 19:** పవిత్రమైన ఆలయాల వద్ద గల హుండీ లే టార్గెట్ గా దుండగులు రెచ్చిపోయారు. బుదవారం తెల్లవారు ఝూమున ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. మండపేట లో ప్రసిద్ధ చెందిన శ్రీ జనార్ధన్ అగస్తే శ్వర స్వామి ఆలయం రథం గుడి వద్ద శ్రీ అభంజనేయ స్వామి వారి భారీ విగ్రహం వుంది. అక్కడ వున్న స్వామి వారి హుండీ లో భక్తులు కానూకలు వేస్తారు. ఆ హుండీ ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పగలగొట్టారు. అందులో నగదు ఎత్తుకుపోయారు. ఈ క్రమం లో మారేడు బాకా పేపర్ మిల్లు వద్ద వున్న ఆలయం లో హుండీ నీ సైతం పగల గొట్టి అక్కడ నగదు తీసుకుపోయారు. ఈ రెండు చొరిలపై ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై టౌన్ సిఐ దారం సురేష్ స్పందించారు. ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. సమీప సి సి కెమరాలను పరిశీలించారు. దుండగులను అదుపులోకి తీసుకుంటామని చెప్పారు.కాగా ఆంజనేయ స్వామి ఆలయం లో గతం లో రెండు సార్లు ఈ విధంగా హుండీ బద్దలగొట్టి సొమ్ము దోచేశారు. కాగా ఇప్పటికీ ఆ కేసుల్లో పురోగతి లేదని అభంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు వాపోతున్నారు.

## కెనరా బ్యాంకు

## ఖాతాదారుల కోసం ఇంటింటా ప్రచారం!



**ధర్మవరం ఫిబ్రవరి 19:** కెనరా బ్యాంకు వారు తమ ఖాతాదారులకు వివిధ వర్గాల ఆర్థిక అభివృద్ధికి కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలు పథకాలు గురించి బుధవారం ధర్మవరం పట్టణంలోని ఇంటింటా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ఆర్ ఎం మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ సమాజంలోనే అన్ని వర్గాల సంక్షేమ ఆరోగ్య అభివృద్ధి కెనరా బ్యాంకు పలు సేవలందిస్తుందని వ్యవసాయ వాణిజ్య కుటీర పరిశ్రమలకు చేతి వృత్తుల వారికి మహిళా ఆర్థిక అభివృద్ధి పలు పథకాల అమ్ములు చేస్తామని ఖాతాదారులకు అవసరమైతే మరిన్ని సేవలు అందించడానికి ఈ ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిస్తున్నారు. ప్రత్యేకించి మహిళా ఆరోగ్యం పరిరక్షణలో భాగంగా కెనరా బ్యాంకు ఎంజెల్ నూతన పథకం ద్వారా మహిళా క్యాన్సర్ కేర్ ట్రీట్మెంట్ కొరకు 10 లక్షలు రూపాయలు వరకు ఆర్థిక సహాయం అందించి పథకాన్ని చేపట్టడం జరిగిందని, ఎందుకుగానో మహిళా ఖాతాల్లో మూడు నెలల కాలపరిమితి వరకు 5000 రూపాయలు నగదు నిలువ చేసి మూడు లక్షల వరకు వైద్య సహాయం అందివ్వడం జరిగిందని 30 వేలను ఉంచిన ఐదు లక్షల వరకు లక్ష రూపాయలు ఉంచిన పది లక్షల రూపాయల వరకు ఉచిత క్యాన్సర్ ట్రీట్మెంట్ కొరకు సహాయం అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక బ్యాంకు మేనేజర్ కార్తికేయన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20 వతేది

## స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూ లు..

ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్.



**ధర్మవరం ఫిబ్రవరి 19:** స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఈనెల 20వ తేదీ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు రెండు దఫా లలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు, మేదర, కుమ్మర, కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా తప్పక హాజరు కావాలని తెలిపారు. వార్డు నెంబర్ 1 నుండి 20వ వార్డు వరకు దరఖాస్తుదారులు ఉదయం 10 గంటలకు, వాడు 21 నుండి 45 వ వార్డు వరకు దరఖాస్తుదారులు మధ్యాహ్నం మూడు గంటలకు హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు అకౌంట్ పుస్తకం, ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు. మెడికల్ షాపులకు దరఖాస్తు చేసుకున్న వారు బీఫార్మసీ డి ఫార్మసీ సర్టిఫికెట్లు తీసుకొని రావలెనని తెలిపారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించిన

## మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం ఫిబ్రవరి 19:** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు బుధవారం సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులతో సమావేశమై, వారి సమస్యలు, విద్యార్థుల భోజన వసతుల గురించి అడిగి తెలుసుకుని, పాఠశాలలోని వంటశాలలను, తరగతి గదులను మరియు పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యం కోసం, మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో కోకోకోలా కంపెనీ ద్వారా పాఠశాలలో నిర్మించబడుతున్న టాయిలెట్లను పరిశీలించారు. ఈ సందర్భంలో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని హరీష్ బాబు సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు భోజనశాల అవసరమని కోరారు. దీనికి సంబంధించి, హరీష్ బాబు వెంటనే స్పందించి సర్వశిక్షా అభియాన్ ఏపీసీ దేవరాజ్ గారితో మాట్లాడి, భోజనశాల నిర్మాణానికి అవసరమైన కొటేషన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్శనలో హరీష్ బాబు, విద్యావిధానంలో ఉన్న పరిస్థితులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ ఆకులేటి భాస్కర్, కావేటి మల్లికార్జున, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కప్పల సుదర్శన్,పోతుకుంట రాజు, బిల్లె శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పొలలకు నీరు అందక ఆందోళనలో

## రైతన్నలు- తక్షణమే పరస్కారింసాలి ఎమ్మెల్యే వేగుళ్ల



**కోనసీమ జిల్లా రిపోర్టర్ ఫిబ్రవరి 19:** ఈ రబీ సీజన్లో పంట కాలువలకు నీరు అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట క్యాంపు ఆఫీసులో ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో నీటి సమస్యలు ఉన్న నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, రైతులు ఎమ్మెల్యే కు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ కష్టపడి పంట పండించే రైతుల పొలాలకు నీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నరన్నారు. రైతులు మరింత ఇబ్బంది పడకుండా ఈ రోజు, రేపట్లో పొలాలకు నీరు అందించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఇన్చార్జ్ ఇ.ఇ రామకృష్ణ, రామచంద్రపురం డి.ఇ రమేష్ లను ఆదేశించారు. ఈ రోజు, రేపు రెండు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరించకపోతే శుక్రవారం జిల్లా కలెక్టర్కి పిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే వేగుళ్ళ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయే కాలం వచ్చింది

**అదిలాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వ దాదాగిరి ఇంకో 5, 6 నెలలే అని, ఆ తరువాత తెలంగాణలో మీ ప్రభుత్వం ఉంటదో, ఊడతదో మీకే తెల్వదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వస్తే అడ్డగోలుగా వ్యవహరించిన వాళ్ల సంగతి చూస్తామని ఘాటు? వ్యాఖ్యలు చేశారు. మంచిర్యాల పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు.ఫిబ్రవరి 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఉద్యోగులు, పట్టభద్రులు, టీచర్లంతా ఎదురు చూస్తున్నారు. ఏ సర్వే చూసినా 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలుపు ఖాయమని స్పష్టం చేస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం, భరోసా ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా బీజేపీ పోరాటాన్ని చూసిన, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అరాచకాలను చూసి ప్రజలు బీజేపీకి మద్దతు తెలుపుతున్నారు. ఉద్యోగులందరికీ కేంద్ర ప్రభుత్వం రూ.12.75 లక్షల ట్యాక్స్ రీబేట్ మినహాయింపు ఇచ్చింది. 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా నిధులు కేటాయించి తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోంది. కేంద్రంపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ కు నేను సవాల్ చేస్తున్నా... కేంద్ర నిధులపై



బహిరంగ చర్చకు సిద్ధమా? ఇది రెఫరెండంగా తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నిలకు రావాలని కాంగ్రెస్ కు సవాల్ చేశారు బండి సంజయ్. కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పరిస్థితి గందరగోళంగా మారింది. ఆయనకు ఏజెంట్లు లేరు. ప్రచారం చేసే నాయకులు లేరు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఆయనకు గెలిపించాలనే ఆలోచనే లేదు. చివరకు ఆయన సొంత కాలేజీ స్టాఫ్ ను పట్టుకుని తిరుగుతున్నడు. ఆయన గెలిస్తే ఉన్న ఉద్యోగాలు పోతాయోమోననే సొంత స్టాఫ్ భావిస్తోంది. మంచిర్యాలలో కొంత మంది దాదాగిరి చేస్తున్నరు. మహా అంటే 6 నెలలకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండే పరిస్థితి లేదు. అవినీతిని రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సీఎం వ్యాఖ్యలే నిరూపిస్తున్నాయి. కమిషన్లకు కక్కుర్తి పడుతున్నరు. ఉద్యోగుల పీఆర్సీని అమలు చేయరు. డీఏలు ఇవ్వాలని అడిగితే పైసల్లేవంటున్నరు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరు. ఆ డబ్బుల కోసం సచివాలయం చుట్టూ, మంత్రుల చుట్టూ తిరిగే దుస్తితి ఏర్పడింది. కానీ 15 శాతం కమిషన్లు ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు అప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉంది. 317 జీవోకు వ్యతిరేకంగా కొట్లాడింది, లాఠీదెబ్బలు తిన్నది, రక్తం చిందించింది, జైలుకు పోయింది మేం. ఆనాడు నా ఆఫీస్ లో నేను దీక్ష చేస్తుంటే... జేసీబీతో కూల్చి నన్ను అరెస్ట్ చేసి లోపలేయాలని పోలీసులను ఆదేశించిండు.. ఆనాడు మీరెటు పోయారు? పీఆర్టీయూ, ఎస్టీయూ, యూటీఎఫ్, డీటీఎఫ్ సహా ఏ ఒక్క సంఘమైనా బీజేపీకి అండగా నిలిచారా? టీచర్లకు మద్దతుగా పోరాడారా? ఆనాడు రేవంత్ రెడ్డిసహా ఎవరైనా మీ పక్షాన పోరాడారా? మీకోసం పోరాడింది బీజేపీ' అని బండి సంజయ్ అన్నారు.

# శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**కర్నూలు :** ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం, శక్తిపీఠమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్‌లతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విసృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. మినరల్ వాటర్ ప్లాంట్లు, ప్రసాదం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేశారు.ముఖ్యంగా శ్రీస్వామివారి దర్శనానికి భక్తులు ఐదురోజుల ముందు నుంచే పాదయాత్రతో శ్రీశైలం తరలివస్తారు. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్ల దూరంలోని కైలాశద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు మంచినీటి ట్యాంకర్లను సిద్ధం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తులు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శ్రీశైలం వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. అలాగే చంటి బిడ్డ తల్లులకు, వయవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలానే క్యూ లైన్ లో దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం ఈ సంవత్సరం 300 ఎశ్రీ వాటర్ బాటిల్ ని కూడా అందజేయనుంది. వాటితో పాటు అల్పాహారం పాలు బిస్కెట్లు అందించనున్నారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డును ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు.ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షేడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు. పలు చోట్ల వైద్య శిబిరాలు, ఆలయ పరిసరాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచుతామని ఆలయ ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులపై ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్ అనిత బీసీ



జనార్దన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బృందం పర్యటించి దేవస్థానం జిల్లా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అలానే జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈవో శ్రీనివాసరావు సంయుక్తంగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 8 లక్షల పైన 11 రోజులపాటు భక్తులు వస్తారని ఈవో శ్రీనివాసరావు అంచనా వేశారు. అందులో భాగంగా నేటి నుంచి 1 వరకు ఆర్జిత సేవలు నిలుపుదల చేసి భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మాత్రమే రేపటి నుండి మార్చి 23 వరకు ఉచిత స్పర్శదర్శనం కల్పిస్తున్నామని అలానే మలధారణ కలిగిన శివస్వాములకు చంద్రావతీ కల్యాణ మండపం ద్వారా ప్రత్యేక దర్శన క్యూలైన్ ఏర్పాటు చేశామననారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్షేత్ర పరిధిలో పలు చోట్ల 39 ఎకరాలలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. శివరాత్రికి విచ్చేసే భక్తులకు 35 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు.. పాతాళగంగలో గంగ మెట్ల వద్ద అలానే రాజుల సత్రం వద్ద భక్తుల స్నానానికి షవర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి వసతి గృహాలకు భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు..ఇవాళ ధ్వజరాహోణసేవతో ప్రారంభమైన ఉత్సవాలు...

20వ తేదీన భృంగివాహన సేవ
21వ తేదీన హంసవాహనసేవ.
22వ తేదీన మయూరవాహనసేవ
23వ తేదీన రావణవాహన సేవ
24వ తేదీన పుష్పపల్లకీ సేవ
25వ తేదీన గజవాహనసేవ
26 వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా ప్రభోత్సవం నందివాహనసేవ, రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పాగాలంకరణ, శ్రీ స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవ కల్యాణం 27న రథోత్సవం తెప్పోత్సవం 28న యాగ పూర్ణాహుతి, ధ్వజావరోహణ మార్చి 01 అశ్వవాహనసేవ, పుష్పోత్సవం, శయనోత్సవం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల వివరాలు ఇలా..
19న శ్రీకాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం
20న ద్వారకా తిరుమల
21న ఇంద్రకీలాద్రి విజయవాడ
22న ఉదయం కాణిపాకం సాయంకాలం తిరుమల తిరుపతి దేవస్థానం
23న ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీ స్వామి అమ్మవార్లకు సీఎం చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు

# అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల :** జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.బుధవారం రోజున జిల్లా సమావేశ మందిరంలో జిల్లా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకే జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా శాఖల సమ్వయంతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ టీం లో బృందాలుగా ఏర్పడి చెక్ పోస్టులు వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో ట్రాక్టర్, లారి అయినా చెక్ చేయాలని అనుమతి లేని వాహనాలను ఎమ్మార్వో పర్మిషన్ ఉందా లేదా అని తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక వాగుల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని ఇల్లీగల్ ఇసుకను జరగకుండా ఏర్పాటు చేసిన టీం బృందాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని తెలిపారు. జిల్లా అంతటా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు. ఎక్కువగా అర్ధ రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా జరిగే మండలాల్లో కథలాపూర్, నాగులపేట్ ,మల్లాపూర్ వంటి ఏరియాలో చెక్




పోస్ట్ లు ఏర్పాటు చేసి అన్ని శాఖల సమ్వయంతో అక్రమ ఇసుక రవాణా జరిగే వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.గోదావరి నది తీరాన ఉన్న ఇబ్రహీంపట్నం ,ధర్మపురి వంటి ఏరియాలో గోదావరి నుండి ఇసుక తీసుకోవడానికి అనుమతి లేదని,ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ,ఎస్పీ అశోక్ కుమార్,కోరుట్ల ,మెట్ పెల్లి ఆర్డీవోలు, జివకార్ రెడ్డి, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**హైదరాబాద్ :** రాజకీయంగా వ్యూహాత్మకంగా మౌనంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇవాళ ఏం మాట్లడనున్నారన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. బుధవారం తెలంగాణ భవన్ లో ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ఏం చేయనుంది. పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఏం చెప్పనున్నారు అన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లోను, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లోను నెలకొంది. పార్టీ రాష్ట్ర కార్యవర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జులు, జిల్లా అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులుఈ సమావేశంలో పాల్గొన్నారు.సాధారణ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ పార్టీ శ్రేణులతోను, ముఖ్య నేతలతోను కొంత వరకు ఓటమిపై సమీక్ష జరిపారు. ఆ తర్వాత తన ఇంటికి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. గత బడ్జెట్ సమావేశాల్లో తొలి రోజు పాల్గొన్న కేసీఆర్ ఆ తర్వాత రాజకీయ మౌన వ్రతంలో ఉన్నారు. ఇటీవలే తనను కలిసి పార్టీ కార్యకర్తల సమావేశంలో తాను కొడితే దెబ్బ మాములుగా ఉండదు, చాలా గట్టిగా ఉంటుందని కాంగ్రెస్ సర్కార్ ను, సీఎం రేవంత్ రెడ్డిని కేసీఆర్ హెచ్చరించారు.ఇక పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్ రావు ప్రభుత్వ హామీల అమలుపైన, పార్టీ నేతల అరెస్టులపైన కొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీలో మరో కీలక నేత కవిత బీసీ సమస్యలు, రిజర్వేషన్లపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి పార్టీ కార్యకర్తల్లో కొంత చర్చ జరిగేలా చేశారు. ఇలా పార్టీలో ముఖ్య నేతలు ఏదో కార్యక్రమాలు చేస్తుంటే, కేసీఆర్ మాత్రం పూర్తి స్థాయిలో తన కార్యాచరమ ఏంటి, పార్టీ నేతలు, శ్రేణులకు తదుపరి రూట్ మ్యాప్ ఏంటి అన్న విషయాల్లో స్పష్టత ఇవ్వలేదు. ఈ సమావేశంలో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఏం చేయనుందో చెప్పే అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తెలంగాణ భవన్ లో జరిగే ఈ సమావేశంలో పార్టీ ఏప్రిల్ 27, 2001 లో ఏర్పడింది. ఈ క్రమంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కేసీఆర్ యోచిస్తున్నట్లు సమాచారం. ఆయా రాష్ట్రాల నుంచి జాతీయ నేతలను ఆహ్వానించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు 400మందిప్రత్యేక అతిధులను ఆహ్వానించనున్నట్లు సమాచారం. ఈ వేడుకల్లోనే పార్టీ భవిష్యత్తు కార్యాచరణను కేసీఆర్ ప్రకటించే అవకాశం ఉంది. రాష్ట్ర, జాతీయ అంశాలపై తీర్మనాలు ఈ జూబ్లీ వేడుకల్లో ప్రవేశ పెట్టనున్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా 25 ఏళ్ల ప్రస్తానం, జయాలు – అపజాయలపై సమీక్ష జరపనున్నట్లు పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. అంతే కాకుండా పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు కొత్త కమిటీలు వేసే అవకాశం ఉందని, గ్రామ స్థాయి వరకు కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేసే అంశంపై ఇవాళ్టి విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నట్లు సమాచారం. దీంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేసేలా కేసీఆర్ రోడ్ మ్యాప్ ఇవ్వనున్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి.ఈ సమావేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన, రేవంత్ రెడ్డి తీరు, హామీల అమలు తీరు తెన్నులపై కేసీఆర్ స్పందించే అవకాశం ఉన్నట్లు గులాబీ నేతలు చెబుతున్నారు. రానున్న రోజుల్లో రేవంత్ సర్కార్ ను చెక్ పెట్టే వ్యూహాలను ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ ఏడాది కాలంలో క్షేత్ర స్థాయిలో ప్రస్తుత ప్రభుత్వ పాలన పై ప్రజలు ఏం అనుకుంటున్నారు అన్న విషయాన్ని నేతల నుండి అడిగి తెలుసుకోవచ్చని కారు పార్టీ నేతలు చెబుతున్నారు.అంతే కాకుండా ఇటీవల ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం, కేంద్ర పాలన తీరు వంటి అంశాలపైన కేసీఆర్ పెదవి విప్పే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర, జాతీయ రాజకీయాలపై ఆయన స్పందన తెలియజేసే అవకాశం ఉందంటున్నారు. అంతేకాకుండా పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకల సమాచారం తో పాటు, పార్టీ క్యాడర్ లో జోష్ నింపేలా దిశా నిర్దేశం చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## నీలకంఠుడి ఆశీర్వాదంతో నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలి



**వనపర్తి :** ఆ..ఆదిదేవుడు, నీలకంటేశ్వరుని ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో సస్యశ్యామలంగా, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరుకున్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ శివాలయంలో నిర్వహించిన శివ స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాలాధారణ వ్రత దీక్ష కార్యక్రమం మనుషులలోని దుర్గుణాలను దూరం చేసి దైవచింతనను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇరుముడి మహోత్సవ కార్యక్రమం నిర్వాహకులకు 50 వేల రూపాయలను విరాళం గా అందజేశారు. కార్యక్రమంలో మాలాధారణ గురుస్వాములు, శివ స్వాములు పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఫొటో పెట్టుకున్నందుకు సిరిసిల్లలో టీస్టాల్ మూసివేయించారు

**యజమాని ఆవేదన**

**ట్రేడ్ లైసెన్స్ లేకపోవడంతో చర్యలు తీసుకున్నామని అధికారుల వివరణ**

**కేటీఆర్ ఫొటో తీసేయడానికి నిరాకరించడంతో కక్ష కట్టారని ఓనర్ ఆరోపణ**

**నాలుగేళ్లుగా అక్కడే, అదే పేరుతో టీ స్టాల్ నడుపుతున్నట్లు వెల్లడి.**

**రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ పేరు, ఫొటో పెట్టుకున్నందుకు అధికారులు తన టీ స్టాల్ మూసి వేయించారని సిరిసిల్లకు చెందిన ఓ వ్యక్తి ఆరోపించారు. కలెక్టర్ కక్ష గట్టి తన టీస్టాల్ బలవంతంగా మూసి వేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ నగరంలోని బతుకమ్మ ఘాట్ లో టీ స్టాల్ పెట్టుకుని జీవిస్తున్నారు. కేటీఆర్ మీద అభిమానంతో తన టీ స్టాల్ కు ఆయన పేరే పెట్టుకున్నానని, ఆయన ఫొటోలను ఏర్పాటు చేసుకున్నానని చెప్పారు. గత నాలుగేళ్లుగా అదే ప్రాంతంలో టీ స్టాల్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపారు. ఇటీవల మున్సిపల్ అధికారులు టీ స్టాల్ వద్దకు వచ్చి కేటీఆర్ ఫొటో తొలగించాలని చెప్పారన్నారు. టీస్టాల్ లేకపోయినా పర్వాలేదు కానీ తాను మాత్రం కేటీఆర్ ఫొటో తొలగించబోనని తాను చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహించి తన టీ స్టాల్ ను బలవంతంగా మూసి వేయించాడని ఆరోపించారు. సిరిసిల్లలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదంటూ బత్తుల శ్రీనివాస్ మీడియా ముందు వాపోయారు. కాగా, ఈ విషయంపై మున్సిపల్ అధికారులు వివరణ ఇస్తూ. టీ స్టాల్ కు ట్రేడ్ లైసెన్స్ లేదని చెప్పారు. లైసెన్స్ లేకుండా నడుపు నడుపుతున్నందుకే టీ స్టాల్ ను మూసి వేయించామని వివరించారు.



## తొక్కే కదా అని తీసి పారేయొద్దు

సాధారణంగా మనమందరం అరటి పండు తినేసి, తొక్కను పడేస్తాం. కానీ తొక్క చేసే ప్రయోజనాలు తెలిస్తే.. తొక్కను కూడా పడేయారు. ఏంటి తొక్కతో ప్రయోజనాలా ఏంటవి అనుకుంటున్నారా? అరటిపండు మన శరీరానికి ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. ఇందులో ఫైబర్ కూడా ఉంటుంది. అలాగే, అరటి తొక్కతోనూ అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అరటి తొక్కలు మిథేన్ వాయువును ఉత్పత్తి చేస్తాయి. వీటిని మొక్కల చుట్టూ వేయడం వల్ల కంపోస్ట్‌లా ఉపయోగపడతాయి. అరటిపండు తొక్కతో పురుగులను బంధించేందుకు ట్రాప్ తయారు చేయొచ్చు. ప్లాస్టిక్ బకెట్‌లో అరటి తొక్కను వేయడం వల్ల పురుగులు ఆకర్షితమవుతాయి. అరటి తొక్కలు కంపోస్ట్ మాదిరి పని చేస్తాయి. అరటి తొక్కలో ఉండే పొటాషియం, ఫాస్ఫరస్ మొక్కలు బాగా ఎదగడానికి సహాయపడతాయి. అరటి తొక్కలు ఫెర్టిలైజర్ మాదిరి పనిచేస్తాయి. ఇవి మొక్కలకు కావాల్సిన పోషకాలను నెమ్మదిగా రిలీజ్ చేస్తాయి. దోమలు లేదా ఏదైనా ఇతర కీటకాలు కుట్టినప్పుడు చాలా మంటగా ఉంటుంది. అవి కుట్టిన చోట అరటి తొక్కతో రుద్దడం వల్ల దురద తగ్గుతుంది. అరటితొక్కలోని తెల్లటి భాగాన్ని మొఖంపై 10 నిముషాల రుద్దాలి. చర్మం మెరిసిపోతుంది. దంతాలు పచ్చగా ఉన్నట్లయితే అరటి తొక్కని పంటిపై రుద్దండి. ఇలా రబ్ చేయడం వల్ల దంతాలు తెల్లగా ఉంటాయి. పంటిపై మరకలు అన్నీ కూడా తొలగుతాయి. అలాగే, అరటి తొక్కల్ని ముఖానికి రాసుకుంటే ముఖం కాంతివంతంగా మారుతుంది. అందంగా కనపడొచ్చు. ఇందులో ఉండే విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి బాగా సహాయపడతాయి. చేతులు, కాళ్లకు ముళ్లు, చెక్క ముక్కలు గుచ్చుకున్న సందర్భాల్లో దానిపై అరటితొక్కను 30 నిముషాల పాటు ఉంచితే అందులోని ఎంజైమ్‌ల కారణంగా లోపల ఉన్న ముళ్లు బయటికి వస్తుంది. అరటి పండు తొక్క లోపలి భాగాన్ని తినడం వల్ల రాత్రిళ్లు మంచి నిద్ర పడుతుంది.

# బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రాణాంతకమా?



కోళ్లతోపాటు ఇప్పుడు మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ వ్యాపిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఇతర దక్షిణాది రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం సృష్టిస్తుంది. అప్రమత్తంగా లేకుంటే ఎవరైనా బర్డ్ ఫ్లూ బారిన పడవచ్చు.పస్తుతం దక్షిణ భారతదేశంలో పలు రకాలు వ్యాధులు జనాలను హడలెత్తిస్తున్నాయి. ఓ వైపు జీబీఎస్ వ్యాధి.. మరోవైపు బర్డ్ ఫ్లూ వ్యాధి. ముఖ్యంగా బర్డ్ ఫ్లూ వ్యాధితో తెలుగు రాష్ట్రాలు అల్లాడిపోతున్నాయి. లక్షలాది కోళ్లు మృత్యువాత పడుతుండటంతో కోళ్ల ఫారం వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోళ్లతోపాటు ఇప్పుడు మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ వ్యాపిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఇతర దక్షిణాది రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం సృష్టిస్తుంది. అప్రమత్తంగా లేకుంటే ఎవరైనా బర్డ్ ఫ్లూ బారిన పడవచ్చు. కానీ అసలు ప్రశ్న ఏమిటంటే, ఈ వ్యాధి బారిన పడ్డారో లేదో మీకు ఎలా తెలుస్తుంది? ఈ కింది లక్షణాలు కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వండని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో పలు రకాలు వ్యాధులు జనాలను హడలెత్తిస్తున్నాయి. ఓ వైపు జీబీఎస్ వ్యాధి.. మరోవైపు బర్డ్ ఫ్లూ వ్యాధి. ముఖ్యంగా బర్డ్ ఫ్లూ వ్యాధితో తెలుగు రాష్ట్రాలు అల్లాడిపోతున్నాయి. లక్షలాది కోళ్లు మృత్యువాత పడుతుండటంతో కోళ్ల ఫారం వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోళ్లతోపాటు ఇప్పుడు మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ వ్యాపిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఇతర దక్షిణాది రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం సృష్టిస్తుంది. అప్రమత్తంగా లేకుంటే ఎవరైనా బర్డ్ ఫ్లూ బారిన పడవచ్చు.

కానీ అసలు ప్రశ్న ఏమిటంటే, ఈ వ్యాధి బారిన పడ్డారో లేదో మీకు ఎలా తెలుస్తుంది? ఈ కింది లక్షణాలు కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వండని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. బర్డ్ ఫ్లూ అనేది ఒక రకమైన వైరల్ ఇన్ఫెక్షన్. ఇది ప్రధానంగా పక్షులకు, మరింత ఖచ్చితంగా చెప్పాలంటే కోళ్లకు సోకుతుంది. కుక్కలు, పిల్లులు లేదా ఇతర జంతువులు, పక్షులు వీటికి సన్నిహితంగా ఉంటే వాటికి ఈ వ్యాధి సోకవచ్చు. కొన్ని అసాధారణ సందర్భాల్లో మనుషులకు కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. నిజానికి, %ఎ5చీ%1 వైరస్ మనుషులకు సోకడం సర్వసాధారణం. కొన్నిసార్లు ఇది తీవ్రమైన అనారోగ్యానికి కారణమవుతుందని తెలుస్తుంది. ఈ వైరస్ సోకిన పక్షులతో, వాటి రెట్టలతో లేదా కలుషితమైన ప్రదేశాల్లో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సంక్రమణ లక్షణాలు మొదట్లో సాధారణ ఫ్లూ మాదిరిగానే ఉన్నప్పటికీ.. ఇది కాలక్రమేణా మరింత తీవ్రమవుతుంది. ఈ వ్యాధి సాధారణ లక్షణాలు అధిక జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, కండరాల నొప్పులు. శ్వాస ఆడకపోవడం. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో ఇది న్యుమోనియా, శ్వాసకోశ వైఫల్యానికి కారణమవుతుంది. కొన్ని సందర్భాల్లో ఇది మరణానికి కూడా దారితీస్తుందని వైద్యులు అంటున్నారు. సాధారణంగా ఈ వ్యాధి సోకిన పక్షులకు 2-10 రోజుల తర్వాత ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.



## మద్యం తాగితేనే ఆ సమస్య వస్తుందనుకుంటే పొరబడినట్లే..

ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. మద్యం తాగడం వల్ల లివర్ ఫ్యాటీ అవుతుందని చాలా మంది అనుకుంటారు. ఫ్యాటీ లివర్ ఆల్కహాల్ వల్ల మాత్రమే కాదు ఈ 5 విషయాల వల్ల కూడా వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫ్యాటీ లివర్ గురించి వైద్యులు ఏం చెబుతున్నారు..? ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి.. కొవ్వు కాలేయం క్రమంగా మొత్తం శరీరాన్ని దెబ్బతీస్తుంది. సకాలంలో చికిత్స అందకపోతే, రోగి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది. అయితే ఫ్యాటీలివర్ ను రెండుగా విభజిస్తారు. ఫ్యాటీ లివర్ సమస్యను ఆల్కహాలిక్, నాన్ ఆల్కహాలిక్ గా పేర్కొంటారు. మద్యం తాగేవారిలో ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. మద్యం తాగని వారిలో కనిపించేది సమస్యను నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్‌గా పేర్కొంటారు. ఏదీ ఏమైనా ఫ్యాటీ లివర్ సమస్యను తీవ్రంగా పరిగణిస్తారు.. అయితే.. లివర్ సమస్యల్లో ఆల్కహాల్ ఫ్యాటీ లివర్ ఎక్కువగా ఉంటుంది. అయితే.. కొవ్వు కాలేయం ఏర్పడటానికి అనేక కారణాలు ఉండవచ్చు. కొవ్వు కాలేయ సమస్యకు కారణమయ్యే విషయాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు..? కొవ్వు కాలేయం ఆల్కహాల్ వల్ల మాత్రమే కాకుండా అనేక ఇతర కారణాల వల్ల కూడా వస్తుంది. అధిక బరువు, బొడ్డు కొవ్వు (బెల్లీ ఫ్యాట్) అధికంగా ఉండటం వల్ల కూడా కొవ్వు కాలేయ సమస్య వస్తుంది. అధిక రక్తపోటు కారణంగా కూడా కొవ్వు కాలేయ సమస్య రావచ్చు. డయాబెటిస్ వల్ల కూడా ఫ్యాటీ లివర్ రావచ్చు. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల కూడా ఫ్యాటీ లివర్ సమస్య రావచ్చు. అధిక ట్రైగ్లిజరైడ్ కారణంగా కూడా కొవ్వు కాలేయ సమస్య రావచ్చు.

## రోజుకు రెండు యాలకులు తింటే చాలు



ఆహారానికి మంచి సువాసనను అందించే యాలకుల్లో ఔషధ గుణాలూ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాత, పిత్త, కఫాలను సమతూకంలో ఉంచడంలో సాయపడతాయి. జీర్ణశక్తి మొదలుకుని శ్వాసవ్యవస్థ పనితీరు మెరుగుదల వరకు అనేక రకాలుగా యాలకులు మేలుచేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. యాలకులతో జీర్ణ వ్యవస్థకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. తిన్న తర్వాత కడుపు ఉబ్బరంగా అనిపిస్తే రెండు యాలకులు నోట్లో వేసుకుని నమిలితే చాలు.. సత్వర ఉపశమనం లభిస్తుంది. ప్రతి రోజూ రాత్రి పడుకునే ముందు యాలకులు తింటే గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి పొట్ట సమస్యలు తగ్గిపోతాయిని నిపుణులు చెబుతున్నారు. యాలకులు శరీర జీవక్రియలను నెమ్మదిగా పెంచుతాయి. వీటిలో ఉండే థర్మోజెనిక్ గుణాలు శరీరంలో క్యాలరీలను సమర్థంగా కరిగించేస్తాయి. రాత్రివేళ యాలకులు తింటే బరువు తగ్గడానికి కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. యాలకులలో ఉండే డైయూరెటిక్ గుణాలు ఉంటాయి. దీంతో శరీరంలో పేరుకున్న మలినాలు బయటికి వెళ్లిపోతాయి. అలా కిడ్నీల ఆరోగ్యానికి అండగా నిలుస్తాయి. శరీరానికి ఉన్న సహజ డిటాక్స్ క్రమాన్ని మెరుగుపరుస్తాయి. రాత్రి వేళ యాలకులు నమిలితే నోటి దుర్వాసన దూరమవుతుంది. దంతాలు, చిగుళ్లకు హానికరమైన బ్యాక్టీరియా నుంచి రక్షణ లభిస్తుంది. యాలకుల సుగంధం మనసుకు ప్రశాంతత చేకూరుస్తుంది. ఒక కప్పు యాలకుల టీ తాగితే శరీరంలో స్ట్రెస్ హార్మోన్ కార్టిసోల్ స్థాయులు తగ్గుతాయి. అలా ఒత్తిడి నుంచి ఉపశమనం దొరుకుతుంది. యాలకులతో కేవలం ఆరోగ్య ప్రయోజనాలు మాత్రమే కాదు..చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేసే లక్షణాలు కలిగి ఉంటాయి. యాలకుల్లో ఉండే యాంటి ఆక్సిడెంట్లు రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో చర్మం మెరిసేలా తయారవుతుంది. యాంటి బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలపై పోరాడతాయి. యాలకుల్లో ఉండే పోషకాలు జుట్టును బలంగా చేస్తాయి.

# భోజనానికి ముందు గ్లాసు మజ్జిగలో ఈ పొడిని కలిపి తాగితే..!

కిడ్నీలో వచ్చే రాళ్లను వాటి పరిమాణాన్ని బట్టి చికిత్స చేసి శరీరం నుండి తొలగిస్తారు. చిన్న రాళ్లను మాత్రలతో కరిగించవచ్చు. కానీ పెద్ద రాళ్లకు సర్జరీ అవసరం కావచ్చు. కానీ, కొన్ని ఇంటి చిట్కాలను పాటించటం ద్వారా మూత్రపిండాల్లో రాళ్ళు సహజంగా విచ్ఛిన్నమై మూత్రం ద్వారా శరీరం నుండి బయటకు వెళ్లిపోతాయి. అవును, ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల శరీరం నుండి మూత్రపిండాల్లో రాళ్లను బయటకు పంపవచ్చు. అయితే, ఇందులో ఈ పదార్థాన్ని కలిపి తీసుకోవాలని గుర్తుంచుకోండి. కిడ్నీలో రాళ్ళు పరిమాణం, ఆకారంలో మారుతూ ఉంటాయి. ఇసుక రేణువు అంత చిన్నవిగా లేదా గోల్ఫ్ బాల్ అంత పెద్దగా కూడా ఉండొచ్చు. మీ శరీరం నుండి కిడ్నీ రాయిని తొలగించకపోతే, అది పెరుగుతూనే ఉంటుంది. కొన్నిసార్లు మూత్రపిండాలు రక్తం నుండి ఉప్పు, నీరు, పొటాషియం, ఆమ్లం, నైట్రోజన్ వంటి వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయలేకపోతాయి. అప్పుడు ఈ పదార్థాలు పేరుకుపోయి మూత్రపిండాలలో స్ఫటికాలను ఏర్పరుస్తాయి. ఈ స్ఫటికాలు కిడ్నీ స్టోన్ అనే ఘన పదార్థంగా మారుతాయి. మజ్జిగలో కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉన్న మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ అనే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. మజ్జిగను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు భోజనానికి ముందు మజ్జిగ తాగడం చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. భోజనానికి ముందు మజ్జిగ తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు విచ్ఛిన్నమై శరీరం నుండి బయటకు పోతాయి. కానీ మజ్జిగలో చిటికెడు ఇంగువా కలుపుకుని తీసుకుంటే అనుకున్న ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువను మజ్జిగలో కలిపి తాగితే, ఎంత పెద్ద కిడ్నీ రాయి అయినా అది విరిగిపోయి మూత్రం ద్వారా బయటకు వెళుతుంది. ఈ పానీయం మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఉత్తమమైనదిగా నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత చిటికెడు ఇంగువను మజ్జిగలో కలిపి తీసుకుంటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. తొందరగా జీర్ణమవుతుంది. కడుపులో ఏర్పడే అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గించడానికి మజ్జిగ సహాయపడుతుంది. ఈ సమస్యలతో బాధపడేవారు మజ్జిగలో జీలకర్ర, ఇంగువ, సైంధవ లవణం కలిపి తీసుకున్నట్లయితే ఉదర సమస్యలు తగ్గుతాయి. అలాగే పరగడుపున మజ్జిగ తాగితే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.



## బిజినెస్

### భారత ఎగుమతులు డీలా



వరుసగా మూడో మాసంలోనూ భారత ఎగుమతులు పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత ఉత్పత్తులు పోటీపడలేకపోవడం, డిమాండ్ సన్నగిల్లడంతో ఈ ఏడాది జనవరిలో ఎగుమతులు 2.38 శాతం క్షీణించి 37.32 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు మాత్రం 10.28 శాతం పెరిగి 59.42 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. దీంతో కొత్త ఏడాది తొలి మాసంలో భారత వాణిజ్య లోటు ఏకంగా 22.29 బిలియన్ డాలర్లకు ఎగిసిందని సోమవారం వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు వెల్లడించాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు ఏర్పాడుతుంది. ఇంతక్రితం 2024 డిసెంబర్‌లో 21.94 బిలియన్లుగా, జనవరిలో 16.55 బిలియన్లుగా వాణిజ్య లోటు చేసుకుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి 10 మాసాల్లో భారత వాణిజ్య లోటు 242.99 బిలియన్ డాలర్లకు చేరింది. "ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. వస్తు సేవల రంగాల్లో భారత ఎగుమతులు మెరుగ్గా ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రైస్, జెమ్స్ అండ్ జువెలరీ రంగాలు ఆరోగ్యకరమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వైరుధ్యాలు, సుంకాల ప్రతీకారం ఉన్నప్పటికీ భారత్ బాగానే ఉంది." అని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ మీడియాతో అన్నారు. 2025–26లో భారత సరుకులు, సేవల ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను చేరొచ్చని బర్త్వల్ పేర్కొన్నారు. 2023–24లో 778 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. గడిచిన జనవరిలో బంగారం దిగుమతులు 2.68 బిలియన్ డాలర్లకు పెరిగాయి. గతేడాది ఇదే నెలలో 1.9 బిలియన్ల విలువ చేసే బంగారం దిగుమతయ్యింది. 2024 డిసెంబర్‌లో ఏకంగా 4.7 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతి జరిగింది. ఇదే సమయంలో చమురు దిగుమతులు 15.27 బిలియన్లుగా ఉండగా.. గడిచిన నెలలో 13.43 బిలియన్లకు తగ్గాయి.

### ఐటీ రిటర్న్ ఆలస్యమైతే రీఫండ్ రాదా?




ప్రతి సంవత్సరం ఐటీ రిటర్న్‌లు దాఖలు చేయడానికి ఆదాయపు పన్ను శాఖ నిర్ణీత వ్యవధిని తెలియజేస్తుంది. ఈ ఏడాది కొత్త పన్ను బిల్లు చర్చల్లో ఉండటంతో చెల్లింపుదారుల్లో కొత్త సందేహాలు మొదలయ్యాయి. రిటర్న్ లు దాఖలు చేయడం ఆలస్యమైతే రిఫండ్ చెల్లింపులు ఉండవా అని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పన్ను బిల్లు కింద ఆలస్యంగా ఐటీ రిటర్న్స్ దాఖలు చేయడం వల్ల రిఫండ్ రాదనే చర్చ జోరుగా వినిపిస్తోంది. దీనిపై తాజాగా ఆదాయపు పన్ను శాఖ స్పందించింది. చెల్లింపుదారులు ఏదైనా కారణంచేత పన్ను చెల్లించడం ఆలస్యమైతే రిఫండ్‌ను నష్టపోవలసి వస్తుంది కదా అని ఈ నిబంధనపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దీనిపై ఎక్స్ వేదికగా ఆదాయపు పన్ను అధికారులు స్పందించారు. గడువు తేదీకు ముందు ఐటీ రిటర్న్ లు దాఖలు చేయనివారు రీఫండ్ చెల్లింపులకు అర్హులు కారనే వార్త చాలా మందిలో ఆందోళనకు కారణమవుతోంది. అయితే, కొత్తగా వచ్చిన పన్ను బిల్లు ప్రకారం అలాంటి మార్పులేమీ చేయలేదని ఐటీ శాఖ స్పష్టం చేసింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులు జులై 31లోగా ఐటీ రిటర్నులు దాఖలు చేయవలసి ఉంటుంది. ఏదైనా కారణంతో ఆలస్యమైతే డిసెంబర్ 31 వరకు రిటర్నులు దాఖలు చేసే అవకాశం ఉంది. అయితే, ఇవేవీ చెల్లింపుదారులు రిఫండ్ ను పొందే విషయంలో అడ్డంకులు కావని అధికారులు తెలిపారు. నూతన ఐటీ బిల్లులో రిఫండ్లలో ఎటువంటి నిబంధనలనూ మార్చలేదని చెప్పింది. ఆలస్యంగా ఐటీఆర్ దాఖలు చేసినప్పటికీ రిఫండ్ పొందవచ్చని క్లారిటీ ఇచ్చింది.

# ఆర్‌బీఐ రెపో రేట్ ఎఫెక్ట్..

# వడ్డీ రేట్లను సవరించిన ప్రముఖ బ్యాంకు



భారతదేశంలో పెట్టుబడిదారులకు నమ్మకమైన పెట్టుబడి ఎంపికగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉంటాయి. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు అనేవి ఆర్‌బీఐ రెపో రేటుకు అనుగుణంగా బ్యాంకులు అందిస్తూ ఉంటాయి. ఇటీవల ఎంపీసీ సమావేశంలో ఆర్‌బీఐ రెపో రేటును సవరించడంతో బ్యాంకులన్నీ ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను సవరిస్తున్నాయి. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన డీసీబీ బ్యాంక్ కొన్ని కాలపరిమితి గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 65 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది. సవరించిన రేట్లు ఫిబ్రవరి 14, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి. ఫిబ్రవరి ఎంపీసీ సమావేశం 2025లో ఆర్‌బీఐ తన రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతం నుండి 6.25 శాతానికి తగ్గించాలని నిర్ణయించాక ఎఫ్‌డీ రేట్లలో సవరణ వచ్చింది. ఐదేళ్ల తర్వాత బెంచ్‌మార్క్ లెండింగ్ రేటులో మొదటిసారి కోత విధించారు. రెపో రేటు తగ్గుదల బ్యాంకుల నిధుల ఖర్చును తగ్గిస్తుంది. కాబట్టి రుణాలు, డిపాజిట్ రేట్లు ప్రభావితమవుతాయి. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు తగ్గిస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో డీసీబీ బ్యాంకు తాజా వడ్డీ రేట్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. డీసీబీ బ్యాంక్ ప్రస్తుతం 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు టెన్యూర్‌కు అనుగుణంగా రూ. 3 కోట్ల కంటే తక్కువ ఎఫ్‌డీలపై సాధారణ పౌరులకు 3.75 శాతం నుంచి 8.05 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. 19 నుండి 20 నెలల వ్యవధి కలిగిన ఎఫ్‌డీలకు అత్యధిక వడ్డీ రేటు 8.05 శాతం అందిస్తుంది. రూ.3 కోట్ల లోపు డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 4.25 శాతం నుంచి 8.55 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. 19 నుంచి 20 నెలల టెన్యూర్ డిపాజిట్లకు అయితే 8.55 శాతం వడ్డీను అందిస్తుంది. అలాగే సాధారణ పౌరులకు 26 నెలల కంటే ఎక్కువ కానీ 37 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీ వడ్డీ రేటును 55 బేసిస్ పాయింట్లు తగ్గించారు. అంటే 8.05 శాతం నుంచి 7.50 శాతానికి తగ్గించారు. 37 నుంచి 38 నెలల మధ్య కాలపరిమితితో వచ్చే ఎఫ్‌డీల వడ్డీ రేటును 8.05 శాతం నుంచి 7.85 శాతానికి తగ్గించారు. అదనంగా డీసీబీ బ్యాంక్ 38 నెలల కంటే ఎక్కువ కానీ 61 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీ వడ్డీ రేటును 65 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అంటే 8.05 శాతం నుంచి 7.40 శాతానికి తగ్గాయి.

# బంగారం ప్రియులకు బ్యాడ్ న్యూస్



మన దేశంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటాము. పెళ్లిళ్లు, శుభ కార్యలయాలకు బంగారానికి డిమాండ్ మరింతగా పెరుగుతుంది. ధరలు తగ్గినా, పెరిగిన బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. దేశంలో బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. రానున్నది పెళ్లిళ్ల సీజన్. మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. రానున్న రోజుల్లో తులం బంగారం ధర లక్ష రూపాయల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి బంగారం ధరలు పరుగులు పెడుతూనే ఉన్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. తాజాగా ఫిబ్రవరి 19న దేశంలో బంగారం ధరలు పెరిగాయి. తులం బంగారంపై స్వల్పంగానే పెరిగినప్పటికీ ఇప్పటి వరకు భారీగానే పెరుగుతూ వస్తోంది. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.79,710 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,960 వద్ద కొనసాగుతోంది. ఈ ధరలు బుధవారం ఉదయం 6 గంటలకు నమోదైనవి. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత మరియు అమెరికన్ విధానాల కారణంగా, ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు. దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు. భారతదేశంలో బంగారం ధర వేర్వేరు నగరాల్లో మారుతూ ఉంటుంది. ఎందుకంటే దేశంలో బంగారం కోసం ఒకే రేటు ఇంకా నిర్ణయించలేదు. ఆయా ప్రాంతాల ట్యాక్స్‌ను బట్టి మార్పులు ఉంటాయని గుర్తించుకోండి. వివిధ రాష్ట్రాలు, నగరాల స్థానిక పన్నులు, ఆభరణాల తయారీ ఛార్జీలు కాకుండా, మరికొన్ని అంశాలు కూడా బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. సాధారణంగా దక్షిణాది నగరమైన చెన్నైలో బంగారం ధరలు వేగంగా పెరుగుతాయి లేదా తగ్గుతాయి.

## స్పోర్ట్స్

# అగ్రపీఠాన్ని అధిరోహించిన శుభ్‌మన్ గిల్




ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నంబర్ వన్ స్థానానికి ఎగబాకాడు. గత వారం ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో ఉండిన గిల్.. ఓ స్థానం మెరుగుపర్చుకుని టాప్ ర్యాంక్‌కు చేరాడు. నంబర్ వన్ స్థానానికి చేరే క్రమంలో గిల్ పాక్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజమ్‌ను వెనక్కు నెట్టాడు. ప్రస్తుత ర్యాంకింగ్స్‌లో బాబర్ 773 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. సచిన్, విరాట్, ధోని తర్వాత ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి చేరిన నాలుగో భారత బ్యాటర్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో గిల్ నంబర్ స్థానానికి చేరడం ఇది తొలిసారి కాదు. 2023 వన్డే ప్రపంచకప్ సమయంలోనూ గిల్ టాప్ ర్యాంక్‌లో ఉన్నాడు. ప్రస్తుతం గిల్ ఖాతాలో 796 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. గిల్‌కు రెండో స్థానంలో ఉన్న బాబర్‌కు మధ్య 23 పాయింట్ల వ్యత్యాసం ఉంది. ఈ వారం ర్యాంకింగ్స్‌లో గిల్‌తో కలుపుకుని భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్–10లో ఉన్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానంలో.. విరాట్ కోహ్లి ఆరులో.. శ్రేయస్ అయ్యర్ 9వ స్థానంలో నిలిచారు. గత వారంతో పోలిస్తే శ్రేయస్ ఓ ర్యాంక్ మెరుగుపర్చుకుని తొమ్మిదో స్థానానికి చేరాడు. తాజా ర్యాంకింగ్స్‌లో సౌతాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ నాలుగులో, న్యూజిలాండ్ ప్లేయర్ డారిల్ మిచెల్ ఐదులో.. ఐర్లాండ్ ఆటగాడు హ్యారీ టెక్టార్ ఏడులో.. లంక కెప్టెన్ అసలంక ఎనిమిదిలో.. షాయ్ హోప్ పదో స్థానంలో ఉన్నారు. బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఆఫ్ఘనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్‌ను కిందకు దించి లంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్ ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ ఓ స్థానం మెరుగుపర్చుకుని నాలుగో స్థానానికి చేరాడు. భారత్ నుంచి టాప్–10లో కుల్దీప్‌తో పాటు సిరాజ్ (10వ ర్యాంక్) మాత్రమే ఉన్నాడు. నమీబియా బౌలర్ బెర్నార్డ్ స్కోల్జ్ మూడులో.. షాహీన్ అఫ్రిది ఐదులో.. కేశవ్ మహారాజ్ ఆరులో.. మిచెల్ సాంట్నర్ ఏడులో .. మ్యాట్ హెన్రీ ఎనిమిదిలో.. గుడకేశ్ మోటీ తొమ్మిది స్థానాల్లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఆఫ్ఘనిస్తాన్ వెటరన్ మొహమ్మద్ నబీ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా రెండో స్థానంలో నిలిచాడు. భారత్ నుంచి రవీంద్ర జడేజా ఒక్కడే టాప్–10లో ఉన్నాడు. జడ్డూ 217 రేటింగ్ పాయింట్లతో పదో స్థానంలో నిలిచాడు. జట్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. టీమిండియా టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుంది. భారత్.. రెండో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాకు అందనంత ఎత్తులో ఉంది. ఇరు జట్లకు మధ్య దాదాపు 800 రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది.

# అతడెందుకు దండగ అన్నారు.. కట్ చేస్తే! తొలి మ్యాచ్‌లోనే సూపర్ సెంచరీ




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ–2025లో మొదటి సెంచరీ నమోదైంది. ఈ మెగా టోర్నీలో భాగంగా కరాచీ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓపెనర్ విల్ యంగ్ (%ఔఅశ్రీశ్రీ¯శీబఅస్త్ర%) అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. కాన్వే, విలియమ్సన్, మిచెల్ వంటి స్టార్ ఆటగాళ్లు విఫలమైన చోట.. యంగ్ తన సూపర్ సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. 107 బంతుల్లో యంగ్ తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు.

విల్ యంగ్‌కు ఇది నాలుగో వన్డే సెంచరీ కావడం గమనార్హం. ఓవరాల్‌గా 112 బంతులు ఎదుర్కొన్న యంగ్.. 12 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 107 పరుగులు చేసి ఔటయ్యాడు.

**జీరో టూ హీరో..**

కాగా ఈ మెగా టోర్నీ ఆరంభానికి ముందు పాక్ వేదికగా జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్‌లో యంగ్ తీవ్ర నిరాశపరిచాడు. ఈ సిరీస్‌లో యంగ్ మూడు మ్యాచ్‌లు ఆడి కేవలం 28 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతడిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. అతడిని ఎందుకు ఎంపిక చేశారని పలువురు మాజీ క్రికెటర్లు పెదవి విరిచారు. కానీ యంగ్ తనపై వచ్చిన విమర్శలకు సూపర్ సెంచరీతో సమాధానమిచ్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో సెంచరీతో మెరిసిన యంగ్ ఓ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు.

ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీ చేసిన నాలుగో న్యూజిలాండ్ ఆటగాడిగా నిలిచాడు. 38 ఓవర్లు ముగిసే సరికి న్యూజిలాండ్ 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. క్రీజులో లాథమ్(57), ఫిలిప్స్(1) ఉన్నారు.

పాకిస్తాన్

ఫఖర్ జమాన్, బాబర్ ఆజం, సౌద్ షకీల్, మహ్మద్ రిజ్వాన్(కెప్టెన్/వికెట్ కీపర్), సల్మాన్ ఆఘా, తయ్యబ్ తాహిర్, ఖుష్దిల్ షా, షాహీన్ అఫ్రిది, నసీమ్ షా, హ్యారిస్ రవూఫ్, అబ్రార్ అహ్మద్.

న్యూజిలాండ్

డెవాన్ కాన్వే, విల్ యంగ్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, టామ్ లాథమ్(వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మైఖేల్ బ్రేస్‌వెల్, మిచెల్ సాంట్నర్(కెప్టెన్), నాథన్ స్మిత్, మ్యాట్ హెన్రీ, విలియం ఓ.రూర్కీ

### పాక్ బౌలర్ సూపర్ బాల్.. పాపం కేన్ మామ! ఐదేళ్ల తర్వాత?







ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ–2025లో భాగంగా కరాచీ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్నతొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ తీవ్ర నిరాశపరిచాడు. పాక్ పేసర్ నసీమ్ షా అద్భుతమైన బంతితో విలియమ్సన్‌ను బోల్తా కొట్టించాడు. అతడి దెబ్బకు కేన్ కేవలం ఒక్క పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. కివీస్ ఇన్నింగ్స్ 8వ ఓవర్ వేసిన నసీమ్ షా.. తొలి బంతిని కేన్ మామకు బ్యాక్ ఆఫ్ ఎ–లెంగ్త్ డెలివరీగా ఆఫ్‌సైడ్ సంధించాడు. ఆ బంతిని విలియమ్సన్ బ్యాక్‌ఫుట్ నుండి డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ బంతి పిచ్ అయిన వెంటనే అతడి బ్యాట్ ఔట్ సైడ్ ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ రిజ్వాన్ చేతికి వెళ్లింది. దీంతో కేన్ మామ హెడ్‌ను షేక్ చేస్తూ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు. ఇందకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. కాగా విలియమ్సన్ సింగిల్ డిజిట్ స్కోర్‌కు అవుట్ కావడం 2019 తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**రవీంద్ర దూరం..**

కాగా ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్.. న్యూజిలాండ్‌ను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్ ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయింది. కానీ ఓపెనర్ విల్ యంగ్(88 నాటౌట్) మాత్రం తన అద్భుతమైన ఆటతీరుతో కివీ స్కోర్ బోర్డును ముందుకు నడిపిస్తున్నాడు. 29 ఓవర్లకు న్యూజిలాండ్ 3 వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేసింది. ఇక ఈ టోర్నీ ఆరంభానికి ముందు జరిగిన ట్రైసిరీస్‌లో గాయపడిన కివీస్ స్టార్ ఓపెనర్ రచిన్ రవీంద్ర ఇంక పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు.దీంతో అతడు తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. అదేవిధంగా ఈ మ్యాచ్‌లో పాక్ ఓపెనర్ ఫఖార్ జమాన్ గాయపడ్డాడు. బంతిని ఆపే క్రమంలో అతడి తొడ కండరాలు పట్టేశాడు. దీంతో అతడు ఆట మధ్యలోనే ఫీల్డ్‌ను వీడి బయటకు వెళ్లిపోయాడు. ఫఖర్ జమాన్, బాబర్ ఆజం, సౌద్ షకీల్, మహ్మద్ రిజ్వాన్(కెప్టెన్/వికెట్ కీపర్), సల్మాన్ ఆఘా, తయ్యబ్ తాహిర్, ఖుష్దిల్ షా, షాహీన్ అఫ్రిది, నసీమ్ షా, హ్యారిస్ రవూఫ్, అబ్రార్ అహ్మద్. డెవాన్ కాన్వే, విల్ యంగ్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, టామ్ లాథమ్(వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మైఖేల్ బ్రేస్‌వెల్, మిచెల్ సాంట్నర్(కెప్టెన్), నాథన్ స్మిత్, మ్యాట్ హెన్రీ, విలియం ఓ.రూర్కీ



# కూలీ సినిమాలో పూజా హెగ్డే

సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన వేట్టయన్ సినిమా అక్టోబర్ 10న విడుదలైంది. దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా నిర్మించింది. ఈ సినిమాలో రజనీకాంత్ సరసన మలయాళ నటి మంజు వారియర్ నటించింది. క్రైమ్ అండ్ యాక్షన్ కథాంశంతో ఈ చిత్రం తమిళం, మలయాళం, తెలుగు, కన్నడ, హిందీ భాషలలో విడుదలైంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమా తర్వాత రజనీకాంత్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ చిత్రంలో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, శృతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ షాహిర్ తదితరులు నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమానుంచి విడుదలైన పోస్టర్స్ సినిమా పై అంచనాలు పెంచేసింది. ఈ సినిమా మొదటి దశ షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం ఈ సినిమా తదుపరి దశ షూటింగ్ జరుపుకుంటుంది ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ లో మరో ముద్దుగుమ్మ కూడా చేరిందని తెలుస్తోంది. ఓ స్టార్ హీరోయిన్ కూలి సినిమాలో స్పెషల్ సాంగ్ చేయనుందని టాక్ వినిపిస్తుంది. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ బుట్టబొమ్మ పూజాహెగ్డే. కూలి సినిమాలో పూజాహెగ్డే . కూలి సినిమాలో పూజాహెగ్డే స్పెషల్ సాంగ్ లో స్టెప్పులేయనుందని తెలుస్తుంది. స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న పూజా హెగ్డే గతంలోను స్పెషల్ సాంగ్ లో స్టెప్పులేసింది. రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేసింది. ఇప్పుడు సూపర్ స్టార్ తో డాన్స్ చేయనుందని తెలుస్తుంది. గతకొంత కాలంగా పూజకు బ్యాడ్ టైమ్ నడుస్తుంది.ఈ అమ్మడు చేసిన సినిమాల్ని ప్రేక్షకులను నిరాశపరిచాయి. రీసెంట్ గా చేసిన దేవ్ సినిమా కూడా బోల్తా కొట్టింది. దాంతో సూపర్ స్టార్ సినిమాలో స్పెషల్ సాంగ్ కు ఒప్పుకుందని తెలుస్తుంది.



# రాజమౌళికి రష్మి ప్రపోజ్ ?

యాంకర్ రష్మీ గౌతమ్ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ప్రేమలో పడ్డారు. రష్మీ అయితే ఓ అడుగు ముందుకేసి తనతో కలిసి డ్యుయెట్ కూడా పాడేసింది. కాకపోతే అది కలలో! ఇదంతా రీల్ లైఫ్‌లో జరిగింది. వీరిద్దరి ప్రేమకహానీకి సంబంధించిన సన్నివేశం క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రష్మీ గౌతమ్ యాంకర్ అవడానికి ముందు సీరియల్స్ చేసింది. యువ సీరియల్‌లో ప్రధాన పాత్రలో నటించింది. ఇదే ధారావాహికలో రాజమౌళి కూడా అతిథి పాత్ర చేసినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన క్లిప్‌ను నెట్టింట వదిలారు. అందులో ఏముందంటే.. రష్మీ తన స్నేహితురాలితో కలిసి ఓ కెఫేలో కూర్చుంది. ఇంతలో రాజమౌళి అక్కడకు వస్తాడు. అది చూసిన రష్మీ ఫ్రెండ్.. ఇన్నిరోజులు నీకు ఫోన్ చేస్తోంది రాజమౌళియా? అని అడుగుతుంది. అటు రష్మీ మాత్రం తనతో ఇన్నాళ్లు కబుర్లాడింది రాజమౌళి అని తెలిసేసరికి గాల్లో తేలుతుంది. జింతాత జితా జితా పాటకు తనతో కలిసి స్టెప్పులేస్తున్నట్లు కలగంటుంది. వెంటనే తేరుకుని తన ఫ్రెండ్‌ను అక్కడినుంచి పంపించేస్తుంది.




**అంకుల్ అయ్యుంటే..**

ఇంతలో జక్కన్న.. రష్మీ దగ్గరకు వస్తాడు. ఆమె సంతోషంతో.. నేనిదంతా నమ్మలేకపోతున్నాను. ఇన్నిరోజులు నాతో మాట్లాడుతుంది మీరా? అని అడుగుతుంది. అందుకు జక్కన్న రోజులు కాదు గంటలు.. అరగంటకోసారైనా మాట్లాడాలిగా అని డైలాగ్ వదులుతాడు. నేను అంకుల్ అయ్యుంటే ఏం చేసేవాడివని ప్రశ్నించగా పర్లేదు, నేను ఆంటీనయ్యేదాన్ని అని రష్మీ రిప్లై ఇచ్చింది. త్వరగా వెళ్లిపోవాలని రాజమౌళి అంటే అప్పుడే వెళ్లాలా అని అతడి చేయి నిమురుతుంది.


**రాజమౌళికి ప్రపోజ్ చేసిన రష్మీ**

ఏంటో చెప్పమని ఆరా తీస్తే రష్మి కనురెప్పలు టపాటపా కొడుతుంది. అది అర్థం చేసుకోలేని రాజమౌళి కళ్లు మండుతున్నాయా? అని అడుగుతాడు. దీంతో హీరోయిన్ కోపంతో ఊగిపోతూ షటప్.. దానర్థం ఐ లవ్యూ... నీక్కూడా తెలీదా? అని అరిచేస్తుంది. ఇది చూసిన జనాలు ఇదెప్పుడు జరిగిందని ఆశ్చర్యపోతున్నారు. రాజమౌళి కళాకారుడే.. రష్మిది చిన్న వయసు కాదన్నమాట.. ఇదెక్కడి కాంబినేషన్‌రా మావా అంటూ కామెంట్లు చేస్తున్నారు. కింగ్ నాగార్జున.. 2007లో యువ సీరియల్ నిర్మించారు. ఇందులో రష్మీ ప్రధాన పాత్రలో నటించింది.

# పాతికేళ్ల తర్వాత కలుస్తున్న ‘వాలి’ జంట



అజిత్ కెరీర్ ని మలుపు తిప్పిన సినిమాల్లో వాలి ప్రధానమైంది. దర్శకుడు ఎస్జె సూర్య ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన బ్లాక్ బస్టర్ కూడా ఇదే. తమిళంలోనే కాక తెలుగులోనూ సూపర్ హిట్ కొట్టింది. అన్నదమ్ములుగా ఒక నెగటివ్ ఒక పాజిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ ని అజిత్ పోషించిన తీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. బావ కళ్ళలో పడి నలిగిపోయే హీరోయిన్ గా సిమ్రాన్ కూడా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చింది. దేవా పాటలు మ్యూజిక్ లవర్స్ ని ఊపేశాయి. తర్వాత ఈ ఇద్దరు ఉన్నయ్ కోడు ఎన్నై చేశారు కానీ అది ఫ్లాప్ అయ్యింది. నవీన్ వద్దే పెళ్లి రీమేక్ అవళ్ వరువాళా మంచి విజయం సాధించింది. ఇదంతా పాతికేళ్ల క్రితం నాటి ముచ్చట. తర్వాత అజిత్, సిమ్రాన్ కలయికలో సినిమా రాలేదు. మళ్ళీ ఇన్ని సంవత్సరాల తర్వాత తెరమీద కలవబోతున్నట్టు చెన్నై అప్డేట్. ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీలో సిమ్రాన్ కో స్పెషల్ క్యామియో ఇచ్చారట. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ దాదాపుగా లాకైనట్టే. అజిత్ కు వీరాభిమాని అయిన ఆధిక్ కు వాలి ఫేవరెట్ మూవీ. అందుకే ఆ కాంబోని ఈ రూపంలో అయినా రిపీట్ చేయాలనే ఉద్దేశంతో స్పెషల్ ఎపిసోడ్ డిజైన్ చేశాడట. సపోర్టింగ్ ఆర్టిస్టుగా మారిపోయిన సిమ్రాన్ తో అజిత్ కు ఎలాంటి సీన్లు ఉండబోతున్నాయో. ఏప్రిల్ 10 విడుదల కాబోతున్న గుడ్ బ్యాడ్ అగ్లీ మీద అభిమానులు విపరీతమైన అంచనాలు పెట్టుకున్నారు. విడాముయార్చి (పట్టుదల) తీవ్రంగా నిరాశ పరచడంలో పుష్ప నిర్మాతలు బ్లాక్ బస్టర్ ఇస్తారనే నమ్మకంతో ఎదురు చూస్తున్నారు.



# ‘మజాకా’ నుండి వచ్చిన మాస్ డాన్స్ నంబర్

సందీప్ కిషన్ నటించిన ‘మజాకా’ మూవీ శివరాత్రి కానుకగా ఈ నెల 26న జనం ముందుకు రాబోతోంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో దీనిని అనిల్ సుంకరతో కలిసి రాజేశ్ దండా నిర్మిస్తున్నాడు. రీతువర్మ హీరోయిన్. రావు రమేశ్, అన్షు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ మూవీకి యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్ మెంట్ తో ఉంటుందని, హెల్తీ కామెడీతో అన్ని వర్గాలను అలరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. తాజాగా ‘మజాకా’ మూవీని నుండి ‘పగిలి’ అనే మాస్ డాన్స్ నంబర్ ను రిలీజ్ చేశారు. ఈ సినిమాకు లియోన్ జేమ్స్ స్వరాలు సమకూర్చాడు. కాసర్ల శ్యామ్, ప్రసన్న కుమార్ బెజవాడ రాసిన ఈ పాటను మహాలింగం, సాహితీ చాగంటి, ప్రభ పాడారు. ఈ సాంగ్ లో సందీప్ కిషన్ ఎనర్జిటిక్ మాస్ డాన్స్ మూమెంట్ అదిరిపోతాయని మేకర్స్ చెబుతున్నారు. మ్యాసీవ్ అండ్ వైబ్రెంట్ సెట్స్ లో ఈ పాటను శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో చిత్రీకరించారు. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన ఫస్ట్ సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్, సెకండ్ సింగిల్ బేబీ మా చార్ట్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. ఈ చిత్రానికి కథ, కథనం, సంభాషణలు: ప్రసన్నకుమార్ బెజవాడ

# బుచ్చిబాబుకు అంత నమ్మకం ఏంటో..



గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ ‘ఉప్పెన’ ఫేం బుచ్చిబాబు కాంబినేషన్‌లో ఆర్‌సీ 16 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! జాన్వీ కపూర్ హీరోయిన్. తాజాగా నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ‘బాపు’ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా బుచ్చిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ సినిమాపై ఆయన ఆసక్తికర కామెంట్ చేశారు. “మా నాన్న చాలా కష్టపడి మమ్మల్ని పెంచారు. ఆయన మా నుంచి భౌతికంగా దూరమై ఏడాది అవుతోంది. ‘ఉప్పెన’ సినిమా విడుదల సమయంలో ఆయన చేసిన పని ఇంకా గుర్తుంది. థియేటర్ గేట్ బయట నిలబడి ‘సినిమా బాగుందా’ అని వచ్చిన వారందరినీ అడిగేవారట. ఆయన సినిమా కూడా చూడకుండా థియేటర్‌కు వచ్చిన వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నేను ప్రస్తుతం తీస్తున్న రామ్‌చరణ్ సినిమా బాగుందా అని ఎవరినీ అడగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది కచ్చితంగా హిట్ అవుతుంది” అని చెప్పారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోను ప్యాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇటీవల శంకర్ దర్శకత్వంలో చరణ్ హీరోగా వచ్చిన భారీ చిత్రం గేమ్ ఛేంజర్ ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో అభిమానులు ఆరర్‌సీ 16పై అంచనాలె పెంచుకున్నారు. ‘బాపు’ ఈవెంట్‌కు దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. “తెలుగు ఆడియన్స్ చాలా మంచివాళ్లు. సినిమా బడ్జెట్‌ను చూడరు. కథ బాగుంటే కచ్చితంగా హిట్ చేస్తారు. ఈ సినిమా కూడా హిట్ కావాలని కోరుకుంటున్నాను. నేను తండ్రి అయిన తర్వాత ఆ గొప్పతనం తెలిసి వచ్చింది” అని అన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com